కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 26 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 175, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


# వీలైనంత తొందరగా కులగణన

## విధి విధానాలపై కమిషన్ చైర్మన్‌తో సీఎం చర్చలు



హైదరాబాద్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) బీసీ కులగణన కోసం వెంటనే కార్యచరణ ప్రారంభించి, వేగంగా పూర్తి చేయాలని బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు సచివాలయంలో సీఎంను కలిశారు. రాష్ట్రంలో బీసీ కులగణనకు అనుసరించాల్సిన విధి విధానాలపై ..మిగతా 2లో

# కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలి



2

జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర ప్రాంతాలుగా ప్రకటించి అభివృద్ధిని నాశనం చేశారు

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ



## శ్రీవారి లడ్డూ విశిష్టతను

# మంటగలిపిన బాబు

## 28న కాలినడకన తిరుమలకు జగన్

### ఆలయాల్లో పూజలకు వైసిపి పిలుపు

అమరావతి,సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుమలకు కాలినడకన వెళ్లనున్నారు. లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలతో తిరుమల ఆలయ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను మంటగలిపారని పేర్కొంటూ వైసీపీ ఆలయాల్లో పూజలకు పిలుపునిచ్చింది. ఈనెల 28న రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో పూజలు చేపట్టాలని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదిక ద్వారా పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆయన తిరుమల వేంకటేశ్వరస్వామి వద్దకు మెట్ల మార్గాన వెళ్లనున్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసీపీ పూజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం ఎక్స్ వేదిక ద్వారా వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్దాలాడుతున్నాని దుయ్యబట్టారు. జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

## డ్రగ్స్ బాట పడుతున్న...

# ఇంజనీరింగ్ విద్యార్థులు

## ఇంజనీరింగ్ విద్యార్థుల్లో కనీస జ్ఞానం ఉండటం లేదు

- ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం
- గంజాయికి బానిసలుగా పెడ్లర్స్‌గా మారుతున్న యువత
- ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి
- గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతున్న యువత
- బిఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్



హైదరాబాద్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీ రింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా రాణించ లేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహీంద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చిన ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ ..మిగతా 2లో

**నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం**

**రెండు లక్షల ఉద్యోగాలు కల్పించినా నిరుద్యోగం పోదు**

2

# దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు

లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

రాజీవ్ స్వగృహ ఇళ్లను వెంటనే వేలం వేయండి

గృహనిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



## గాడిద ఉంటేనే...

# గుర్రం విలువ తెలుస్తుంది

చిట్టినాయుడు ఉంటేనే కేసీఆర్ విలువ తెలుస్తుంది

చేసింది చెప్పుకోక పోవడం వల్లనే ఓడిపోయాం

హైడ్రా పేరుతో హైడ్రామాలు ఆడుతున్న రేపంత్

వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్) ఓటమి కూడా మనకు మంచిదే గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది. ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు .అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం తెలంగాణ భవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు ..మిగతా 2లో



# కష్టపడిన ఏ ఒక్కరినీ విస్మరించం

**పదవులను సేవగా భావించండి అహంకారం ప్రదర్శించకుండా చూడండి కార్పోరేషన్ చైర్మన్లకు సీఎం చంద్రబాబు హితవు**

అమరావతి సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్) నూతనంగా ఎంపికైన కార్పొరేషన్ల ఛైర్మన్లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పదవులు పొందిన వారితో ఏపీ సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్డీయే ప్రభుత్వంలో పదవిని అహంకారంగా భావించకుండా బాధ్యతతో మెలగాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'ఎన్డీయే ..మిగతా 2లో

## హైడ్రాకు 169 మందిని

# కేటాయిస్తూ ఉత్తర్వులు

### చెరువులు నాలాల పరిరక్షణనే ప్రభుత్వ ధ్యేయం



హైదరాబాద్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) చెరువులు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 169 మందిని హైడ్రా కోసం కేటాయించింది. ఇందులో సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు కూడా ఉన్నారు. హైడ్రా బుల్డోజర్లు మూసీ వైపు దూసుకెళ్లనున్నాయి. ఈ వారాంతంలో మూసీ ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. శని, ఆదివారాల్లో భారీగా మూసీ ఆక్రమణలను కూల్చివేయనున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేత లు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశిరచుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. కాగా మూసీ నివాసితుల కోసం ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించింది. బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నివాసితుల ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లనున్నారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు. వారం రోజుల్లో ప్రజలను ఒప్పించి ఇళ్లను ఖాళీ చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## ఆర్ కృష్ణయ్య కోసం...

# కాంగ్రెస్ బీజేపీల కర్చీఫ్

### నేరుగా కలిసిన తీన్మార్ మల్లన్న, మల్లురవి

### బీసీ కమిషన్ జాతీయ అధ్యక్షుడు



హైదరాబాద్ సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్) వైకాపా తరపున రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య రాజీనామా చేయడంతో ఇప్పుడు ఆయన చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. తాను కేవలం బిసి ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు రాజీనామా చేసానని కృష్ణయ్య ప్రకటించారు. అయితే ఆయనను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎంపి మల్లు రవిలు ఆయనను కలసి తమ అభిప్రాయాం చెప్పారు. బీసీ సంఘం నాయకుడు, వైసీపీ తరపున రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య తన పదవికి సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన రాజీనామాకు ..మిగతా 2లో



## నాలుగేళ్లలో 12 లక్షల

# ఎకరాలకు నీరు

### త్వరగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి

### పాలమూరు ప్రాజెక్టులను పరిశీలించిన మంత్రులు

మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) 'పాలమూరు-రంగారెడ్డి' తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు.ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పర్యటించారు. కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ..మిగతా 2లో

# జానీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దు

### నాలుగు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి

### జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ



హైదరాబాద్,సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్) తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనను ..మిగతా 2లో

# మూసీ సుందరీకరణ భారీ కుంభకోణం

### కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా.. మురుగుశుద్ధి ప్లాంట్‌ను సందర్శించిన కేటీఆర్



హైదరాబాద్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీని టెండర్లను పాకిస్థాన్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్తోంది. 94 శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్లీ శుద్ధి ఎందుకని ..మిగతా 2లో

# దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు

హైదరాబాద్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణశాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీ ల ఏర్పాటుకు విధివిధానాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించు కుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా... అవసర మైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహాలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జానీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దు

మొదటి పేజీ తరువాయి...

నాలుగు రోజులపాటు పోలీసు కస్టడీకి కోర్ట్ అనుమతించింది. ఈ మేరకు జానీ మాస్టర్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ అనంతరం న్యాయస్థానం తీర్పు వెల్లడిరచింది. 4 రోజులు కస్టడీకి ఇస్తున్నట్టు స్పష్టం చేసింది. బుధవారం నుంచి శనివారం వరకు కస్టడీకి రంగారెడ్డి కోర్టు అనుమతించింది. పోక్సోపై నార్సింగ్ పోలీసులు విచారణ జరపనున్నారు. జానీ మాస్టర్‌ను కస్టడీలోకి తీసుకునేందుకు నార్సింగ్ పోలీసులు చంచల్ గూడ జైలుకి వెళ్లారు. కాగా ఇప్పటికే బాధితురాల నుంచి పోలీసులు పలు ఆధారాలను సేకరించారు. వీటిని జానీ ముందు పెట్టి ఆయనను పోలీసులు ప్రశ్నించ నున్నారు. కాగా జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడిరది. పోలీసు విచారణలో జానీ మాస్టర్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. బాధితురాలు ఇప్పటికే పలు సాక్ష్యాలను సమర్పించారంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో విచారణలో జానీ మాస్టర్ చెప్తారన్నది ఆసక్తికరంగా మారింది. అత్యాచారం కేసులో అరెస్టయిన జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషా(42)ను పోలీసులు ఇటీవలే చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఆయన్ను గోవా నుంచి నగరానికి తీసుకొచ్చి శుక్రవారం మధ్యాహ్నం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గాల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. కస్టడీలో థరడ్ డిగ్రీ ఉపయోగించవద్దని కోర్టు పోలీసులను ఆదేశించింది.

## మూసీ సుందరీకరణ భారీ కుంభకోణం

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. తమ హయాంలో హైదరాబాద్‌ను మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో మురుగు శుద్ధి కేంద్రంలను ప్రారంభించామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఫతేనగర్ మురుగు శుద్ధి కేంద్రంను ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. వీటి నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండిరగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్ధాలు చెప్పారని విమర్శించారు. ఎస్టీపీల పెండిరగ్ పనులను ఈ ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం జరుగుతోందని చెప్పారు. మరోవైపు కూకట్‌పల్లి ఎస్టీపీని కేటీఆర్, భారాస నేతలు పరిశీలించ నున్నారు.

## నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు

మొదటి పేజీ తరువాయి...

రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండిరగ్ ప్రాజెక్టులను కూడా భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రులు పరిశీలించారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ విరీడియాతో మాట్లాడారు. గట్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డికి రూ. 27500 కోట్లు కేటాయించామని ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు అక్కడికక్కడే పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సంవత్సరంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన అంజనగిరి రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ బాట పడుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి...



పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యా బోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3 లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్, సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడవిరీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన ఏ ఒక్కరినీ విస్మరించం


మొదటి పేజీ తరువాయి...



ప్రభుత్వంలో పదవి అనేది బాధ్యత. మనలో ఎక్కడా అహంకారం కనిపించకూడదు. ఏ పదవిలో ఉన్నా ప్రజా సేవకులమనే గుర్తు పెట్టుకోవాలి. ప్రజల కంటే మనం ప్రత్యేకమని భావించ కూడదు. మన నడవడిక, తీరు ప్రజలు గమనిస్తారు. మన ప్రతి కదలికా మాటా, పని గౌరవంగా, హుందాగా ఉండాలి. ముందుగా చెప్పినట్లు మూడు పార్టీల వారికి పదవులు ఇచ్చాం. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకమైన విధానాన్ని పాటించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో మంచి కసరత్తు చేసి పదవులు ప్రకటించాం. ఫేజ్-1లో ముందుగా కొందరికే పదవులు ఇవ్వగలిగామని అన్నారు. ఇంకా నామినేటెడ్ పోస్టులు ఉన్నాయి. కొందరు నాయకులు తొందర పడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. మన పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని గుర్తుపెట్టుకోవాలి. ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్ ఇవ్వలేకపోయిన వారికి మొదటి లిస్టులో కొంతవరకూ అవకాశం కల్పించాం. కష్టపడిన వారికి మొదటి లిస్టులో ప్రాధాన్యం ఇచ్చాం. మిగిలిన వారికీ అవకాశాలు వస్తాయి. అంటే మిగిలిన వారు పనిచేయలేదని అర్థం కాదు. పార్టీ కోసం జైలుకు వెళ్లిన వారు, ఆస్తులు కోల్పోయిన వాళ్లు, కేసులు ఎదుర్కొన్న వారు ఉన్నారు. పార్టీకి ఎవరు ఎలా పనిచేశారో నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. టీడీపీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లూ ఉన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చెయ్యాలనే విషయంలో స్పష్టంగా ఉన్నాం. కష్టపడిన ఏ ఒక్కరినీ విస్మరించం అని హావిరీ ఇచ్చారు. నామినేటెడ్ పదవుల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. జనాభా దామాషా లెక్కన బీసీలకు నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. విరీకు కేటాయించిన విభాగాలను ముందుగా బాగా స్టడీ చేయండి. ఏ కార్యక్రమాలు చేపట్టవచ్చనే విషయాలపై లోతుగా కసరత్తు చేయండి. పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమల ఏర్పాటులో ఏపీఐఐసీ పాత్ర కీలకం. మౌలిక సదుపాయాల కల్పనతో పెద్దపెద్ద కంపెనీలను తీసుకు రావచ్చు. మనం పరిశ్రమల కోసం భూములు సేకరిస్తే గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు వాటిని కేటాయించి లక్ష్యం నెరవేరకుండా చేసింది. పరిశ్రమలు వస్తే ఉపాధి, ఉద్యోగాలు వస్తాయి. కానీ మాజీ సీఎం జగన్ ఇళ్ల స్థలాల పేరుతో వాటిని ఇచ్చారు. ఆర్టీసీని నిలబెట్టాలి. ఎలక్ట్రిక్ బస్సులు తేవాలి. కార్గో పెంచాలి. పెద్దస్థాయి నేతలకే కాదు ట్రాక్ రికార్డ్ ఆధారంగా చిన్నస్థాయి నేతలకూ కార్పొరేషన్లలో అవకాశాలు కల్పించాం. బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. కష్టపడి పనిచేస్తే మరిన్ని మంచి అవకాశాలు విరీకూ వస్తాయి. మనకు వచ్చిన విజయాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ పని చేయాలి. సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెర్స్ అని నేను, పవన్ కల్యాణ్ చెప్పాం. అదే అందరూ పాటించాలి. 15రోజుల్లో వరదసాయం అందించాం. బాధితులను నిలబెట్టే ప్రయత్నం చేశాం. ఇదీ మన విధానం. దీనికి అనుగుణంగా విరీరూ పనిచేయాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సమన్వయంతో విరీరంతా పని చేయాలని కోరుతున్నా. విరీ వల్ల కూటమి ప్రభుత్వానికి పొలిటికల్ గెయిన్ ఉండాలి. ఆల్ ది బెస్ట్ అంటూ చెప్పారు.

# గాడిద ఉంటేనే... గుర్రం విలువ తెలుస్తుంది

మొదటి పేజీ తరువాయి...



కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని అన్నారు. అసలు ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని,ఈ విషయాన్ని ఆయన దోస్తులే తనకు చెప్పారన్నారు. లంకెబిందెలు ఉంటాయనుకున్నా అని అన్నాడని, లంకెబిందెల కోసం దొంగలు కదా వెతికేది అని కామెంట్స్ చేశారు. కొంతమంది పార్టీ నుంచి పోతే పోనివ్వాలని, కుండ పగిలినా సరే కుక్క బుద్ధి తెలుస్తుందన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టీని వదిలి వెళ్లారన్నారు. మన వాళ్ల ఇళ్ల చుట్టు తిరిగి సిగ్గు లేకుండా కండువాలు కప్పి చేర్చుకున్నది ముఖ్యమంత్రి కాదా. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడు తున్నాడు. ఇజ్జత్, మానం ఉన్నోడు అట్ల మాట్లాడుతాడా గాంధీ మా ఎమ్మెల్యే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరు విరీ ముఖ్యమంత్రి కాదా స్టేషన్ ఘన్‌పూర్‌లో బరాబర్ ఉపఎన్నిక వస్తది. తప్పకుండా మనమే గెలుస్తాం. చిట్టి నాయుడు, వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. నీ బావమరది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చావ్ అని ప్రశ్నించారు. 9 నెలలుగా రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలాగా బీజేపీ ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే గుజరాత్ మోడల్ బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. హైడ్రా అనే హైడ్రామా వరంగల్‌లో కూడా మొదలైతది అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విచక్షణారహితంగా నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న వైనంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైడ్రా కూల్చి వేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకుంటాం అంటే కూడా సమయం ఇవ్వకుండా అధికారులు మెడలు పట్టి బైటికి నెట్టేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. చిన్న పిల్లల కళ్లముందే వాళ్ల తల్లిదండ్రులు పెట్రోల్ పోసుకుంటే, వేదశ్రీ అనే చిన్న పాప ఆ బాధను చెప్తుంటే మనసున్న ప్రతి ఒక్కరిని ఆ సంఘటన కలిచివేసిందన్నారు. కస్తూరిబాయి అనే మహిళ చెప్పుల దుకాణాన్ని బుల్డోజర్‌తో తీసి పారవేయటం అనేది మానవత్వం ఉన్న సర్కారు చేయాల్సిన పనేనా అని ప్రశ్నించారు. సామాన్లు తీసుకుంటా అంటే కనీసం గర్భిణిలకు కూడా సమయం ఇవ్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒక్కటే అడుగుతున్న. ఈ ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదా అని నిలదీశారు. హైడ్రా బాధితులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా తెలంగాణ భవన్‌కు రండి. న్యాయపరంగా, విరీకు మేము అండగా నిలుస్తం. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, లీగల్ సెల్ విరీకు పూర్తి అండగా నిలుస్తుందని హైడ్రా బాధితులకు భరోసా నిచ్చారు. లక్షలు వెచ్చించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి గతేంటని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చిందన్నారు. దీనికి సిఎం సమాధానం చెప్పాలన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలి ప్రజలవిరీద పడడం సబబు కాదన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలి

**జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర ప్రాంతాలుగా ప్రకటించి అభివృద్ధిని నాశనం చేశారు**

**లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ**

జమ్మూ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హెూదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హెూదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హావిరీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హెూదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ధి పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హెూదా పునరుద్ధరణ విరీ హక్కు. విరీ భవిష్యతు అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బిజెపి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.



## ఆర్ కృష్ణయ్య కోసం... కాంగ్రెస్ బీజేపీల కర్చీఫ్

మొదటి పేజీ తరువాయి...

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మంగళవారం ఆమోదం తెలిపారు. ఆర్ కృష్ణయ్యను మోదీ ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించే అవకాశం ఉందంటూ బీజేపీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. కృష్ణయ్యతో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి భేటీ అయ్యారు. కృష్ణయ్య నివాసానికి వెళ్లి మరీ కలిశారు. ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు వెళ్లినట్టు సమాచారం. మరి కృష్ణయ్య మనసులో ఏముంది, మల్లు రవి ఏం చర్చించా రన్నది తెలియాల్సి ఉంది. ఆర్.కృష్ణయ్య తదుపరి అడుగు ఆసక్తికరంగా మారింది. ఆయన్ను మోదీ ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించే అవకాశం ఉందని బీజేపీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా కొత్త పార్టీ ఏర్పాటు చేయాలని రెండ్రోజుల కిందట జరిగిన సమావేశంలో పలు బీసీ సంఘాలు ఆయన్ను కోరాయి. అయితే అంతకుముందే బీజేపీ జాతీయ అగ్ర నేతలు ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించినట్లు ప్రచారం జరిగింది. ఆయనకు కీలక పదవి కట్టబెట్టడం ద్వారా తెలంగాణలో బీసీ ఓటుబ్యాంకు మరింత పెంచుకోవచ్చన్న అంచనాల్లో భాగంగా వారు ఆయనతో చర్చించినట్లు చెబుతున్నారు. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఆయన్ను జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమిస్తారనడానికి సంకేతాలని బీజేపీ వర్గాలు అంటున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు.

## బీసీల కోసమే... రాజకీయాలకు దూరం

**ప్రముఖ బిసి నేత ఆర్.కృష్ణయ్య వెల్లడి**

హైదరాబాద్ సెప్టెంబర్ 25(నిఘా న్యూస్) బీసీ ఉద్యమం బలోపేతానికే తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు చెప్పారు. అందుకే తాను రాజ్యసభను వదులుకున్నానని అన్నారు. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలన్నారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదు. బీసీల తరఫున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బీసీల గురించి ఆలోచించే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ప్రజా ఉద్యమం, బీసీ ఉద్యమమే నా కార్యాచరణ. రాజ్యాధికారంలో వాటాతో పాటు చట్టసభల్లో 50 శాతం సీట్లు ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి. బీసీల కోసం చాలా త్యాగాలు చేయాల్సివస్తుంది. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేయాలని కోరుతున్నాం. అన్ని పార్టీల వారు ఈ ఉద్యమంలోకి రావాలి. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే నా జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి బీసీ బిడ్డా పోరాడాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరోవైపు ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. బీసీలకు న్యాయం జరగాలని.. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆయన ఆహ్వానించారు.

## వీలైనంత తొందరగా కులగణన

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రితో కమిషన్ ఛైర్మన్, సభ్యులు చర్చించారు. బీసీ కులగణన ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడి విధానాలను పరిశీలించాలని సీఎం తెలిపారు. బీసీ కులగణన వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తామని సీఎం హామి ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు. రాష్ట్రంలో బీసీ కులగణనకు అనుసరించాల్సిన విధి విధానాలపై ముఖ్యమంత్రితో చర్చించిన కమిషన్. బీసీ కులగణన ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించిన సీఎం. అవసరమైతే ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని సూచించిన సీఎం.వెంటనే బీసీ కులగణనకు కార్యాచరణ ప్రారంభించి వేగంగా ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన సీఎం. వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హావిరీ ఇచ్చిన ముఖ్యమంత్రి.

## సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ

### కార్పొరేటర్ భిక్షపతి చారి



**బాలాపూర్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ప్రజల్లో బీజేపీ పట్ల విశేష ఆదరణ ఉందని, ప్రతీ బూత్ లో అత్యధికంగా పార్టీ సభ్యత్వం తీసుకునేలా పనిచేస్తున్నామని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో 177, 182 బూత్ లలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా బీజేపీ పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. వారి వారి ఇంట్లోనుండే అందరూ ఆసక్తిగా ఫోన్ ద్వారా ఆన్లైన్ లోనే సభ్యత్వం తీసుకుంటునట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీం రాజ్, ఎర్రగడ్డ రమేష్, చందు, రామోజు భాస్కర చారి, నారోజు అశోక్ చారి, దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం పడి గాపులు



**నారాయణపేట, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని మొద్దుంపూర్ గ్రామంలో బుధవారం పెన్షన్లు పంపిణీ చేద్దామన్న నెట్వర్క్ రాకపోవడంతో గంటల తరబడి వేచి చూసిన వృద్ధులు. నెట్వర్క్ అందుబాటులోకి రాకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని తపాలా శాఖ అధికారి రామలింగారెడ్డి తెలియజేశారు. పెన్షన్ దారులు కూలి పనులు వదులుకొని పెన్షన్ గురించి పడిగాపులు కాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



**నాచారం, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 224 లో బూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పండిట్ దీనదయాల్ జయంతి వేడుకలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ అంత్యోదయ విధానంతో సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. పార్టీ స్థాపన సమయంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం డివిజన్ సభ్యత్వ నమోదు ఇంచార్జులు యోగేశ్వర్ రెడ్డి, చంద్రమౌళి, బూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్, లక్ష్మారెడ్డి, శ్రీధర్, యాదగిరి, కృష్ణ, రాము, కిషన్ ఇతర నాయకులు కార్యకర్తలు.

## హెూంగార్డు చికిత్సకు పోలీసుల సాయం


### 2.25 లక్షల సాయం

### అందజేసిన రాచకొండ కమిషనర్



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** రాచకొండ సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో హెూం గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న పి.ధరమ్ సింగ్ అనారోగ్యం (బ్రెయిన్ ట్యూమర్) కారణంగా ఈ నెల 17వ తేదీన దిల్షుక్‌నగర్‌లోని కమలా హాస్పిటల్‌లో చేరి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. భారి ఖర్చుతో కూడిన ఆపరేషన్ కావడం కారణంగా తోటి ఉద్యోగులు ఆర్థికంగా తోడ్పాటు అందించారు. రూ. 2,25, 543 ల మొత్తాన్ని బుధ వారం రాచకొండ కమిషనర్ కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు చేతుల మీదుగా హెూమ్ గార్డ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం తమ ప్రథమ ప్రాధాన్యం అని, ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందిని వీలైనంత మేరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. తమ సహెూద్యోగి కుటుంబానికి సహాయం అందించిన పోలీసు స్టేషన్లు, అంబర్ పేట సిబ్బందిని కమిషనర్ ఈ సందర్భంగా అభినందించారు.

## ఇంధన నిర్వహణపై సుస్థిరత సదస్సు




**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ప్రముఖ ఫ్లెక్సిబుల్ వర్క్ స్పేస్ ప్రొవైడర్లలో ఒకటైన వుయ్ వర్క్ ఇండియా తన సుస్థిరత సదస్సు రెండో ఎడిషన్ ను హైదరాబాద్ లోని క్రిషే ఎమరాల్డ్ లో నిర్వహించినట్లు వుయ్‌వర్క్ ఇండియా సీఈఓ కరణ్ విర్వానీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రారంభ ఎడిషన్ విజయవంతమైన తరువాత, ఈ సం. ఇంధన నిర్వహణలో సహకారం, సృజనాత్మక పరిష్కారాలపై ఈ శిఖరాగ్ర సమావేశం నొక్కి చెప్పిందన్నారు. ఇది భారత దేశాన్ని సుస్థిర భవిష్యత్తు వైపు నడిపిస్తుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించండి

### డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని టీచర్లు లేని స్కూల్స్ లో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని అదనపు తరగతి గదులు నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈ.వి.నర్సింహ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం సమర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చిల్కానగర్ డివిజన్ లోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో 560 మంది పిల్లలు చదువుతున్నారని వారికి ఉపాధ్యాయుల కొరత ఉందని ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, ఇంగ్లీష్, గెజిటెడ్ హెడ్మాస్టర్, లేక విద్యార్థులకు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి కి తెలపడం జరిగింది. వెంటనే డి ఓ ఈ నరసింహారెడ్డి ఎమ్మెల్యే ఇచ్చిన వినతి పత్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, జిల్లా డిఇఓ లకు చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థలకు చేరిన పాఠశాల తరగతి గదులను నూతన తరగతి గదులు నిర్మించాలని లక్ష్మారెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇచ్చిన ప్రతిపాదనను వెంటనే సిఇ కి ఎండోస్ చేస్తూ ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవే కాకుండా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని డిఓఈ నర్సింహా రెడ్డి ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి

### హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్



**హబ్సిగూడ, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** జనసంఘ్ పూర్వ అధ్యక్షులు అఖిలభారత బీజేపీ మాజీ అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ అధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ఆయన రచించిన సిద్ధాంతాలనే ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టత కోసం పాటు పడుతున్నారని చెప్పారు.వికేంద్రికృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారంగా ఉండాలన్న ఆయన, భారతదేశం ఒక స్వతంత్ర స్వతంత్ర దేశంగా ఉండాలని భావించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి భావనలపై భారతదేశం ఆధారపడి ఉండకూడదని భావించిన వారు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, రంగరవి, అల్కాపురి సురేష్, హరిబాబు, ముశిగంపల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ వివాదంపై నిరసన



**నామాల గుండు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** లడ్డు తయారీలో జంతువుల కొవ్వులను వాడారు అనే వివాదంపై లష్కర్ జిల్లా సాధన సమితి గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో నామాల గుండు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నామాలు గుండు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నోముల ప్రకాష్ గౌడ్, పార్టీల కతీతంగా బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్. కాంగ్రెస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అత్యంత పరమ పవిత్రమైన తిరుపతి లడ్డు అనగానే ప్రతి ఒక్క హిందువు పవిత్రంగా కళ్ళకు అద్దుకొని తినే ఆ ప్రసాదంలో కూడా ఇలాంటి జంతు కొవ్వులను కలపడం నాణ్యతలేని కల్తీ నెయ్యిని వాడడం చాలా దారుణం అని, దీనికి సంబంధించిన అధికారులను పాలక మండలి విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, ఆకారం రమేష్, టిడిపి నాయకులు మహేందర్ యాదవ్, కె కొమరయ్య, రమేష్, ప్రవీణ్, కుంచాల ఏడుకొండలు, కరాటే రాజు బాలరాజు యాదవ్, లష్కర్ జిల్లా కన్వీనర్ కొండల్ వెంకటేశ్వరరావు, ప్రభు గుప్త సునీల్, కృష్ణ ముదిరాజ్, శైలేందర్, మిట్టపల్లి బాబురావు, అశోక్, అశోక్ చారి, టిఆర్ఎస్ శేఖర్, మహాత్మా లలిత సహస్రనామ పారాయణ మండలి సత్యవతి, విశాలాక్షి, జబర్దస్త్ ఆర్టిస్టు శ్రీహరి, లయన్స్ క్లబ్ రామారావు, పర్రె గోపాల్,వివేక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మద్దతు ప్రకటించారు. అదేవిధంగా పంచ ఆశయ పరిషత్ బ్రాహ్మణ సంఘం ప్రధాన కోశాధికారి జగన్ బృందం మద్దతు ప్రకటించారు.

# బూరుగు పూడిలో కూటమి నేతల పూజలు



**జగ్గంపేట, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ సభ్యులు పాఠం శెట్టి రవి ఆధ్వర్యంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు బూరుగుపూడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతకు భంగం కలిగించిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడో బుద్ధి చెప్పారని అయినప్పటికీ వారిలో మార్పు రాలేదని జగన్ రెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ లు అన్య మతస్తులు తప్ప హిందువులు పనికిరాని వారు ప్రశ్నించారు. ఎంతో పవిత్రతతో హిందువులు సాక్షాత్తు వెంకటేశ్వర స్వామిగా భావించే లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వును కలపటం చాలా తీవ్రమైన చర్యగా వారు అభివర్ణించారు. తక్షణమే దోషులను శిక్షించాలని సిట్ అధికారులు విచారణ తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాకుల పెద్దకాపు, పాఠం శెట్టి మీసాల నాగేశ్వరరావు, బాలుకుల చిన్నోడు, కన్ని శ్రీను, పాఠంశెట్టి బూరయ్య, కర్రీ ప్రకాశరావు, జనసేన నాయకులు పాఠంశెట్టి రమేష్, కర్నాకుల సూరిబాబు, పాఠం శెట్టి సూరిబాబు, కర్ణాకుల సత్తిబాబు, బిజెపి నాయకులు బాలిన వెంకటేశ్వరరావు, ఏర్రయ్య, పెద్ద కృష్ణ, బాబి, హరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి



**శ్రీకాకుళం, సెప్టెంబరు 25 (నిఘా న్యూస్):** విద్యార్థులలో తార్కిక జ్ఞానమును పెంపొందింప చేయుటకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం 8,9,10 తరగతుల విద్యార్థులకు చెకుముకి ప్రతిభపరీక్షను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా బుధవారం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ ప్రతిభాపరీక్షను జేవివి నిర్వహించారు. ఈ పరీక్షలో 8,9,10, తరగతులకు చెందిన 86 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్షలో తార్కిక జ్ఞానమును సంభందించి గణితము,శాస్త్ర విజ్ఞానంలోని 40 ప్రశ్నలుంటాయి.ఇది 4 అంచెల విధానములో పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో పరీక్షలు నిర్వహిస్తారు.ప్రతి స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతి వారీగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తారు. ఈసందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు గొంటి.మురళీధర్, జిల్లా అధ్యక్షులు కుప్పిలి. కామేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత.చైతన్య, విద్యార్థలను ద్దేశించి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సమాజంలో మూఢనమ్మకాలును పారద్రోలటానికి అనేక జాగృతి కార్యక్రమాలు నిత్యము చేపడుతుందని తార్కిక ఆలోచన అనేది మనిషి ఎదుగుదలకు మూలమని ఈ చెకుముకి ప్రతిభా పరీక్షలో తార్కిక ఆలోచన పెంపోందించే ప్రశ్నలుంటాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి భాస్కరరావు,లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, చిన్నారావు, రాము,రవికుమార్, మురళీధరరాజు, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాళ్ జయంతి వేడుకలు



మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి నివాళులు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి సందర్భంగా, మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధి దీన్ దయాళ్ నగర్ లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది. దేశ సేవనే జీవిత పరమావధిగా, ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రతిపాదించి, కార్యకర్తల మనోహృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహెూన్నత వ్యక్తి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, స్థానిక కార్పొరేటర్ శ్యానం రాజ్యలక్ష్మి హాజరైనారు. దీనదయాళ్ సేవా కేంద్ర వ్యవస్థాపకులు థియోయిరెడ్డి సిమి రెడ్డి, అధ్యక్షులు జూలూరి శ్రీనివాస్, కార్యదర్శులు సూర్యనారాయణ మూర్తి, కోశడికారి రామకృష్ణ, సంఘ పెద్దలు రవీంద్రనాథ్, వసూజీ, జగదీష్, ఇతర జర్యకర్తలు, బీజేపీ వినాయకనగర్ అధ్యక్షులు ఓం ప్రకాష్, షబీర్ నాయకులు డీఆర్ నరసింహ గౌడ్, ఆనంద్ గౌలీకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సాయి సురేష్, జ్యితిర్మయి, సుమలత, గోపాల్, జగదీష్ చారి, వెంకటేష్, ఇతర కార్యకర్తలు, కాలనీ వాసులు గడప నరసింగ్, ఉపేంద్ర, జగదీష్, డిక్సిట్, తదితరీలు పాలొన్నారు.

## హమాలీల కూలీని పెంచండి

### నల్ల బ్యాడ్జీలతో నిరసన

### తెలిపిన పౌర సరఫరా శాఖ హమాలీలు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 25 (నిఘా న్యూస్):** సివిల్ సప్లై హమాలీల కూలిరేట్ల అగ్రిమెంట్ జీవో వెంటనే విడుదల చేయాలని అమలు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో కార్మికులు విదులు నిర్వహిస్తున్నారు. ఏ.పి.సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి.) రాష్ట్ర సమితి పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లాలో గల 14 ఎం.ఎల్.ఎస్.స్టాక్ పాయింట్స్ వద్ద నేటి నుండి మూడు రోజులు నిరసన కార్యక్రమాలు కార్మికులు చేపట్టారు.రెక్కలు కష్టానికి తగ్గ కూలీ రేట్లు ప్రభుత్వం అందించక అర్ధాకలితో అలమటిస్తున్న హమాలీ కార్మికులకు తక్షణమే కూలీ రేట్లు అగ్రిమెంట్ జీఓ విడుదల చేసి అమలు చేయాలని,ఇరవై తేదీ తరువాత ఇస్తున్న కూలీ రేట్లు బిల్లు ప్రతి నెల 10వ తేదీ లోపు హమాలీలకు చెల్లించాలని,రేషన్ షాపులో కుదింపును ఆపి,పాత పద్ధతిలో సరుకుల రవాణా చేయాలని కోరుతూ శ్రీకాకుళం, నరసన్నపేట, ఆమదాలవలస, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి, మెళియాపుట్టి,రణస్థలం, కంచిలి,జీ.సిగడాం తదితర సివిల్ సప్లై గొడౌన్స్ వద్ద నల్ల బ్యాడ్జీలు కళ్ళకు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.రాష్ట్ర సంఘం పిలుపు అములు అయ్యేటట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీమన్నారాయణ, చిక్కాల గోవింద రావు,కల్యాయక్ పర్యవేక్షిస్తున్నారు.

## ఎమ్మెల్యే ముఠా గోపాల్ ను సన్మానించిన గంగ పుత్రులు



**వరంగల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** హన్మకొండలో జరిగిన వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశానికి ఆత్మీయ అతిధిగా విచ్చేసిన ముషీరాబాద్ శాసన సభ్యుడు ముఠా గోపాల్ గంగపుత్రను వరంగల్ గంగపుత్ర హౌసింగ్ పాలక మండలి సభ్యులు పాక రాంచందర్ గంగపుత్ర మద్దేర్ల రామ్మూర్తి గంగపుత్రలతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ ముఠా గోపాల్ గంగపుత్ర వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందిస్తూ నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డోలి రాజలింగం గంగపుత్ర పారిపెల్లి రాజేంద్రకుమార్ గంగపుత్ర, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలక మండలి సభ్యులు పాల్గోన్నారు.

## యాదగిరిగుట్టలో మల్లారెడ్డి పూజలు



**మేడ్చల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామిని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం లక్ష్మీ నృసింహ స్వామి దర్శనానికి వచ్చిన మల్లారెడ్డికి అర్చకులు ఘనస్వాగతం పలికారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని నరసింహ స్వామి నీ కోరుకున్నానని మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, ఒగ్గ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది డిమాండ్




**పెబ్బేరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నెలకొన్న ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి కళాశాలలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ప్రభుత్వము, పాలకులు మారుతున్న విద్యారంగ పరిస్థితి మారడం లేదన్నారు. అనంతరం పెబ్బేరు ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పెబ్బేరు మండల కన్వీనర్ గా అంజి, కొ-కన్వీనర్ గా లక్ష్మణ్ కమిటీ సభ్యులుగా మహేష్,శివ, వెంకటేష్,శివ కోటి, సందీప్ లను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది సమక్షంలో ఎన్నుకున్నారు.

## తూప్రాన్ లో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు



**తూప్రాన్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినారు. తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, దేశ అంతర్గత భద్రత, విదేశాలతో సత్సంబంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయ వంతంగా కొనసాగిస్తున్నదని అన్నారు. దేశప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

### అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయడంలో పోలీసుల నిర్లక్ష్యం



**వలిగొండ, సెప్టెంబరు 25 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల నాయకులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయకుండా పోచంపల్లి ఎస్సై కాలయాపన చేస్తున్నారని, ఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా నిందితులను ఇంతవరకు పట్టుకోలేకపోతున్నారని వివిధ కుల సంఘాల నాయకులు మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని చెప్పినా ఇంతవరకు దుండగులను పట్టుకోలేక నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, బిఎస్పి జిల్లా నాయకులు గుండు కృష్ణ, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, బీఎస్పీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సందేల శ్రీను, జహంగీర్, అంజయ్య, లక్ష్మయ్య, లింగస్వామి, నరసింహ, ఎంఎస్ఎఫ్ నాయకులు బూడిద భాస్కర్, రాపోలు కృష్ణ, రాపోలు మల్లేష్, మాడుగుల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయవద్దు

### ఎమ్మెల్యే గంగులకు దుర్శేడ్, గోపాలపూర్ గ్రామస్తుల వినతి



**కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థలో తమ గ్రామాలను విలీనం చేయొద్దంటూ దుర్శేడ్, గోపాలపూర్ గ్రామస్థులు బుధవారం కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను వారి నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే విలీన ప్రక్రియను ఆపాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపూర్ మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, అరె శ్రీకాంత్, గోనె నర్సయ్య, నేరెళ్ల శ్రీనివాస్, అశోక్, రాజకమల్, కుమార్, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, గాంధీ జయంతి.. వారోత్సవాలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా సమితి పిలుపు




**శ్రీకాకుళం, సెప్టెంబరు 25 (నిఘా న్యూస్):** భారత స్వాతంత్రోద్యమంలో ముఖ్య పాత్రను పోషించినటువంటి భగత్ సింగ్, మహాత్మా గాంధీ జయంతి వారోత్సవాలు ఈనెల 25 నుండి అక్టోబర్ 2వ తారీఖు వరకు నిర్వహించనన్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి చందు, బి హరీష్ ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం నందు జిల్లా నాయకులు బుధవారం వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో కార్పొరేటీకరణ అధిక విద్యా ఒత్తిడి వల్ల విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాలకు ఎంతగానో అలవాటు పడుతున్నారని, ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకే మరింత చైతన్యవంత పరిచేందుకు ఈ వారోత్సవాలు భాగంగా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మందు సిగరెట్టు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాంస్కృతికమైనటువంటి కార్యక్రమాలతో పాటుగా విద్యార్థులను మరింత చైతన్యపరిచేందుకు విద్యార్థులను ఈ వారోత్సవాల్లో భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. అవసరమైతే జిల్లా పోలీస్ శాఖ కూడా ఇందులో భాగస్వామ్యం చేసే విద్యార్థులను మరింత చైతన్య పరుస్తామని చెప్పారు. అలాగే జిల్లా స్థాయిలో వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించి మొదటిది తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. నేటి విద్యా విధానంలో విద్యా కాషాయకరణ జరుగుతున్న నేపథ్యంలో స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ మహాత్మా గాంధీ లాంటి స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రల స్థానంలో మతోన్మాద శక్తులైనటువంటి ఆర్ఎస్ఎస్ పాఠాలను చేర్చే ఇప్పటికే విద్యను కాషాయకరణ చేసినటువంటి ప్రభుత్వ వైఖరిని గుర్తు చేశారు. ఈ వారోత్సవాల సందర్భంగా ఏదైతే ప్రభుత్వం విద్యార్థులకు చరిత్ర అందని ద్రాక్ష చేసిందో భగత్ సింగ్ వారసులుగా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన శాస్త్రీయ విద్యను అందించేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతిపిత బిరుదంకితుడైన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ స్థానంలో నేడు కేంద్ర ప్రభుత్వం జాతిపితగా స్వాతంత్రోద్యమంలో ఎటువంటి పాత్రలేని సావర్కర్ లాంటివాళ్లను విద్యార్థులు మెదడులోకి బలవంతంగా ఎక్కించడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులందరినీ చైతన్యపరిచి, తద్వారా సమాజ పురోగతికి దారి తీసే విధంగా భారత విద్యార్థి ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం సంతోష్, ఉపాధ్యక్షులు సిహెచ్ రాజు నాయకులు ఖగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పోయిన రైతులకు పరిహారం అందజేయాలి

**పామర్రు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ఇటీవల సంభవించిన వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ కవులు రైతు సంఘ అధ్యక్షులు మొవ్వ తాసిల్దారు కార్యాలయంలో సంఘ నేతలు వినతి పత్రంను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు మాట్లాడుతూ వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగం ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వరి పంటకు ఎకరాకు 25 వేలు, పసుపు వంటి వాణిజ్య పంటలకు లక్ష వరకు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. భూమి స్వభావం తో సంబంధం లేకుండా ఈ క్రాప్ చేయాలని వీటిలో మునిగి పాడైపోయిన విద్యుత్ మోటార్లకు ప్రభుత్వమే మరమ్మత్తులు చేయించాలని రెండో పంట వేసుకునేందుకు విత్తనాలు ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని




వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుబ్రమణ్యం ఎం.సుబ్రహ్మణ్యం కర్ణాకర్ సుబ్బారావు తదితర నేతలు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని బిజ్వార్ గ్రామంలో బుధవారం మంచినీళ్ల వాటర్ ట్యాంక్ నిండి వృధాగా పోతున్న నీళ్లను పట్టించుకునే నాధుడే లేదు. మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో వాటర్ పైపులు మరమ్మతులు ఉన్నప్పటికీ నీళ్లు అందక మండల పరిధిలోని కొన్ని గ్రామాలు ఇబ్బందులు పడుతున్నారు. బిజ్వార్ గ్రామంలో అయితే వృధాగా నీళ్లు పోతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా వృధాగా పోయే నీళ్లను వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరారు.**

*-నారాయణపేట, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):*

# మొక్కలను నాటి తల్లిదండ్రుల పేర్లను పెట్టండి

### పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్

**ఘట్ కేసర్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటాలని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ సూచించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో ఉన్న డిఆర్సీ సెంటర్ దగ్గర మొక్కలను నాటి వాటికి తన తల్లి సరస్వతి పేరు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హి కార్యక్రమాన్ని చేపట్టారని, ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సానిటేషన్ ఇన్స్పెక్టర్ వాణి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ప్రతిరోజు కార్యక్రమాలను విజయవంతం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల యందు మొక్కలు నాటి వాటికి తమ తల్లిదండ్రుల పేరు పెట్టుకుని ప్రేమగా చూడాలని సూచించారు. దీంతో పర్యావరణం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం




చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటు ఇంజనీర్ సాయితేజ సూపర్వైజర్లు వినోద్, నర్సింగ్ సుభాష్, అక్షయ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ కళాశాలలో... వరల్డ్ ఫార్మసిస్ట్ డే వేడుకలు




**భువనగిరి, సెప్టెంబరు 25 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ పరిధి రాయగిరి లోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో బుధవారం రోజున ఫార్మసిస్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఫార్మసిస్టులు ఆరోగ్య రక్షణ రంగ వ్యవస్థలలో అంతర్భాగమని ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ముఖ్యపాత్ర అని అన్నారు. కళాశాల డైరెక్టర్ పల్లె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఔషధాల వినియోగంలో ఫార్మసిస్టుల పాత్ర గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త ఔషధాల పరిశోధన అభివృద్ధిలో ఫార్మసిస్టుల పాత్ర గురించి వివరించారు. ఇందులో భాగంగా నిర్వహించిన రంగోలి పోటీలో, ఉపన్యాస పోటీలలో, క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ప్రియాంక,అనిత, సాహితి, ఇస్మాయిల్, పారిజాత, దివ్య, సుజాత, అమూల్య, అమర్నాథ్, నాగరాజ్,మహేష్, బాలరాజు,ఏవో సునీత పాల్గొన్నారు.

# కింగ్ కోటి పరిధిలోని బస్తీ దవాఖానాల తనిఖీ

### వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, అస్వస్థతకు గురై ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. వర్షాలు మళ్లీ కురుస్తున్నాయి. తద్వారా ప్రజలకు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కావున ప్రభుత్వ ఆదేశానుసారం డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని వెల్లడించారు. పర్యవేక్షణలో భాగంగా కింగ్ కోటి క్లస్టర్ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని అరుంధతి నగర్, భీమా మైదాన్, బస్తీ దవాఖానాలకు పర్యటించారు. అదేవిధంగా డి.బి.ఆర్ మిల్స్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల విషయాలపై ఆరా తీశారు. ఓపి రిజిస్టర్, వ్యాధి నిర్ధారణ పరీక్షల రిజిస్టర్, గర్భవతులకు అందుతున్న వైద్య సేవల రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో భాగంగా, అవసరమైన వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఫలితాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ ఫలితాలను బట్టి వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉండేందుకు, వారు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను, ఆరోగ్య జాగ్రత్తల ఆవశ్యకతను స్పష్టంగా వివరించాలన్నారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా వారికి చైతన్య పరచవలసిన బాధ్యత, వైద్య సిబ్బందిదే అని పేర్కొన్నారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, గర్భిణీ స్త్రీలకు సమయానుసారంగా వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే గర్భంలో శిశువు సైతం ఆరోగ్యం పదిలంగా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయించుకునే విధంగా చూడాలని వెల్లడించారు. మాతా శిశు ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని స్పష్టంగా వెల్లడించారు. ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యంగా ప్రతి ఒక్క వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## అరూరులో బిజెపి సభ్యత్వ నమోదు



**వలిగొండ, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని అరూరు గ్రామ మధిర జంగారెడ్డి పల్లిలో బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్. రెడ్డి సభ్యత్వం నమోదు చేయించారు. ప్రజలు స్వచ్ఛందంగా సి.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీను బొంత భాస్కర్ శివరాత్రి వెంకన్న పరమేష్ మహేష్ దయాకర్ శ్రీను ఆంజనేయులు పజిల్ రాము దాసు మల్లేష్ సుమన్ నాగుల బిక్షపతి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లిలో కూటమి నేతల ప్రాయశ్చిత దీక్షలు



**గోకవరం, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని లడ్డు కల్తీ చేసిన దోషులను శిక్షించాలని కోరుతూ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి మోకాళ్ళపై ప్రాయశ్చిత్త దీక్ష చేసిన కూటమి నాయకులు ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గత వైసిపి ప్రభుత్వంలో ఎంతో పవిత్రమైన లడ్డును కాసుల కోసం కక్కుర్తి పడి సనాతన ధర్మాన్ని నాశనం చేస్తూ లడ్డు తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలను కలిపి అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. అంగన్వాడి రాష్ట్ర కార్యదర్శి ధర్మానందకుమారి మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతులనెహ్రూ పిలుపు మేరకు ప్రతి గ్రామంలోనూ కూడా దేవాలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నామని ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డును అపవిత్రం చేసిన దోషులను ఆ భగవంతుడు, చట్టం కూడా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, యేలేటి బాబి, సుంకర సీతారామయ్య కంటే రామారావు వెన్న వీరబాబు, బిక్కిన బాబి, రాయుడు శివ, రాయపాటి బాబురావు, మొగలావల్లి,సూరిమిల్లి సత్తిబాబు, పోతుల త్రిమూర్తులు, మింగి చంద్రరావు, కారి చర్ల సత్తిబాబు, పోలినాటి యాత్రాశాస్త్రి అప్పికొండ సింగరరావు, చెక్కపల్లి దుర్గ,ఆలయ ధర్మ కర్త కాటంరెడ్డి భావన్న దొర, ఆర్ ఎస్ ఎస్ నాయకులు వెన్నా సూరిబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీటిని బిక్కేరు వాగులోకి పంపాలి



**మోత్కూరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీ లోని నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ వ్యవస్థను చెరువు లోకి కాకుండా మోత్కూర్ బిక్కేరు వాగులోకి పోయే విధంగా ఏర్పాటు చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ కోరారు.బుధవారం ఆయన మాట్లాడుతూ మోత్కూర్ లో నిత్యం ప్రజలు వినియోగిస్తున్న బోర్ వాటర్ చెరువుకు అనుసంధానంతో ఉంటుంది కాబట్టి.తిరిగి డ్రైనేజీ వ్యవస్థను చెరువులోకి పంపడంతో చెరువు పొల్యూషన్ అవుతుందని, ప్రజలారోగ్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు ఏ ప్రణాళిక లేకుండా ఇష్టానుసారంగా నడుస్తున్నాయని ఆరోపించారు. మునిసిపాలిటీ పట్ల శ్రద్ధ వహించి పొల్యూషన్ నుంచి కాపాడే బాధ్యత మున్సిపాలిటీ అధికారులకు, చైర్మన్, కౌన్సిలర్ల పైన ఉందని,నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున జిల్లాలో ఆందోళన చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కోమటి అనిల్,బండి మహేష్, బోయిన గణేష్, జంపాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల.. రేషనలైజేషన్ మార్గదర్శకాల్లో మార్పు చేయాలి

## పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**తల్లాడ, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** పిఆర్ టియు తల్లాడ మండల శాఖ సర్వసభ్య సమావేశం తల్లాడ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో. మండలశాఖ అధ్యక్షులు పాష అధ్యక్షతన జరిగింది. ముందుగా మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో పాఠశాల విద్యాసంచాలకులు ఈ నెల 20న జిల్లా కలెక్టర్ లకు విడుదల చేసిన ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలు ప్రాథమిక విద్యకు తూట్లుపొడిచేలాఉన్నాయని,తక్షణమే మార్గదర్శకల్లో మార్పుచేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ 25 ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది




విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90 మందికి ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు కు 7 ఉపాధ్యాయ పోస్టులు ఉండేలా ఉపాధ్యాయ సర్దుబాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకోవడం శోచనీయమని వర్క్ ఎడ్జెస్ట్ మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఆందోళనకుగురి చేయ వొద్దని, ఖాళీ పోస్టుల్లో వెంటనే డీఎస్సీ, నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడన్నా విద్యార్థులు సంఖ్య తక్కువ ఉండి ఉపాధ్యాయులు సంఖ్య మరీ ఎక్కువ ఉంటే సర్దుబాటు చేయడాన్ని పి ఆర్ టి యు, వ్యతిరేకించడం లేదని, అదే క్రమం లో విద్యార్థులకు న్యాయం జరిగేలా,నాణ్యమైన విద్య అందేలా విద్యాశాఖ చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, డబ్బులు నెలలు గడుస్తున్నా విడుదల చేయకపోవడం, చివరికి ఉద్యోగ విరమణ చేసిన ఆరు నెలలకు కూడా పెన్షన్ బిల్లులు మంజూరు కాకపోవడం ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తోందని వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరీ చేయాలని డిమాండ్ చేసారు. సర్వసభ్య సమావేశంలో నూతనంగా మండల అధ్యక్షుడు గా ఉంగరాల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి గా అద్దంకి గోపాల క్రిష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు వరలక్ష్మి ఫౌండేషన్ అవార్డులు

**తూప్రాన్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద తూప్రాన్, మాసాయిపేట, మనోహరాబాద్, శివంపేట, చేగుంట, వెల్దుర్తి, నేషనల్ హైవేను అనుకొని వున్న కొన్ని మండలాలలో సమర్థవంతంగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ కవులుగా, కళాకారులుగా, సమాజ సేవకులుగా ఉంటూ, పాఠశాల సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే 56 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినారు. పురోహితులు వ్యాఖ్యాత హరిరంజన్ శర్మ సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ భారతి కోడె, పోచంపల్లి ఎక్స్ హైవేస్ మేనేజర్ వెంకటరమణ, వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పి.బి మురళి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. తూప్రాన్ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ పి.బి. మురళి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమంలో ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసినందుకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో




వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ భారతి కోడె, పోచంపల్లి ఎక్స్ ప్రెస్ హైవే మేనేజర్ వెంకటరమణ, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ బి.మురళి, ఉపాధ్యాయులు శ్రీహరి రంజన్ శర్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యల పరిష్కారానికి... గ్రామ సహాయకులకు శిక్షణ

## మిషన్ భగీరథ ఎస్సి ఎన్.రఘువీర్

**పటాన్ చెరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** గ్రామాల్లో నీటి సమస్యల సత్వర పరిష్కారం కోసం గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ ఇస్తున్నట్లు మిషన్ భగీరథ ఎస్సీ ఎన్.రఘువీర్ తెలిపారు. బుధవారం పటాన్ చెరులోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామ మంచినీటి సహాయకులను నియమించి వారిని శిక్షణ అందిస్తుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా గ్రామాలలో నీటి సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని చెప్పారు. గ్రామాలలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చిన్న చిన్న సమస్యలను మంచినీటి సహాయకులే మరమ్మత్తులు చేసుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతుందని అన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతుల మొదటి రోజు చేతి పంపులు, రెండవ రోజు వాటర్ క్వాలిటీ, మూడవరోజు పైప్లైన్ లీకేజీ అరికట్టడం, నాలుగో రోజు వాటర్ పంప్ సెట్ లపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలో చిన్న



గ్రామ పంచాయితీలో ఒక్కరు, పెద్ద గ్రామ పంచాయతీలో ముగ్గురు చొప్పున 615 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల వల్ల చిన్నచిన్న మరమ్మత్తులు చేసుకోవటం, నీటి నాణ్యత, కరెంటు ఓల్టేజీ, సమస్యలు పరిష్కారం అవడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా చేయటానికి వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ షేక్ పాషా, డిఈలు శ్రీనివాస్, సుచరిత, ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ హరి శంకర్ గౌడ్, గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి

కీసర, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్): దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో "స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గృహకల్ప కాలనీలోని 1,2,3వ వార్డులో బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి,చైర్ పర్సన్ ప్రణీత కలసి స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్జీకె లోని బ్లాక్ లలోనీ చెత్తను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రామ, పట్టణ ప్రాంతాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయడంపై అవగాహన సదస్సు ను నిర్వహించి స్థానిక ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. అంతరం కాలనీలోని ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ విగ్రహాల సమీపంలోని పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడం జరిగింది. అనంతరం ప్లాస్టిక్ వాడకం ద్వారా వచే అనర్థాల గురించి వివరించడం జరిగింది. "స్వచ్ఛత హి సేవ- 2024 "లో భాగంగా నాసిన్ చెరువులో వినాయకుడి నిమజ్జనంలో ఏర్పడిన వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో




మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, స్థానిక కౌన్సిలర్స్ నాను నాయక్,నాగాయపల్లి సుజాత శ్రీని, స్థానిక ప్రజాప్రతినిధులు,కాలనీ వాసులు, మహిళా సంఘాల ఆర్పిలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో...

## మాజీ ఎంపీటీసీ భర్త అమరేందర్ మృతి



**జవహర్ నగర్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ సమీపంలో స్కూటీని డీసీఎం ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. వివరాల ప్రకారం గత వారం కురుస్తున్న వర్షానికి రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో నీళ్లు చేరి గుంతలు ఏర్పడ్డాయి. స్కూటీ నడుపుచున్న వ్యక్తి ఈ గుంతలను తప్పించబోయి స్కూటీ పడిపోవడంతో అదే సమయంలో వెనకాల నుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ స్కూటీ పైనుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయాలపాలైన మోటారిస్టు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కీసర మండలం తిమ్మాయిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ భర్త అమరేందర్ గా గుర్తించారు.

# పిఆర్టీయు సభ్యత్వ నమోదు ప్రారంభం




**పెబ్బేరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** పెబ్బేరు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో పిఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు దొడ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్ జిల్లా పరిషత్ ఆదర్శ పాఠశాల కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పెండింగ్ లో ఉన్నటువంటి ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బౌద్ధారెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు సూర చంద్రశేఖర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ గౌడ్,శివశంకర్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,వరప్రసాద్,జయంత్ రెడ్డి,చిన్న రాములు,రాజు,రవికుమార్,ప్రదీప్ కుమార్,కృష్ణ గౌడ్,దామోదర్ బాబు,మహేష్,రాఘవేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా భారతిలో గణిత విజ్ఞాన మేళ

## హాజరైన కార్పొరేటర్ సింధు




**భారతి నగర్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** భారతీనగర్ డివిజన్ పరిధిలోని విద్యాభారతీ హైస్కూల్లో గణిత విజ్ఞాన సాంస్కృతి మేళ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సింధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి గణిత విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆవిష్కరణ సామర్థ్యాన్ని పెంపొంది స్తాయని చెప్పారు. పాఠశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతీ విద్యాపీఠం హైదరాబాద్ వారిచే మూడు రోజుల పాటు ఈ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాపీఠం పాఠశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. సుమారు 100కు పైగా నమూనాలను ప్రదర్శించనున్నారని తెలిపారు.

# కాచిగూడలో విద్యార్థుల స్వచ్ఛతాహి సేవ



**కాచిగూడ, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని జిహెచ్ఎంసి అంబర్ పేట్ సర్కిల్ పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా-2024 కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం కాచిగూడ జూనియర్ కాలేజీలో స్వచ్ఛతాహి సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. చిరంజీవి, విద్యాశాఖ అధికారులు సుమన్, ఖాజా నిజాముద్దీన్, సానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్, జవాన్ రాందాస్, ఎస్ ఎఫ్ ఏ లు, నరసయ్య, సతీష్, సోమయ్య, వేణుగోపాల్, దేవా, మధు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు

## అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** చెన్నాపురాన్ని దత్తత తీసుకుంటున్నట్లు అశ్వారావుపేట నియోజవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రకటించారు. దత్తత గ్రామంలో వారం రోజులు గడవకముందే ఒక కోటి ఏడు లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచటానికి ముందుగా పూర్తిస్థాయిలో సి సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టటం జరుగుతుందని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా నియోజకవర్గంలో మొదటిసారిగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తామని అలాగే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించటానికి అధికారులు విశేషంగా కృషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి ప్రతి అవసరాన్ని గమనించి తనకు నివేదిక అందించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన బ్యారికేడ్లు



**అంబర్ పేట్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్ వద్ద రోడ్డుపై ఏర్పాటు చేసిన ఇనుప బ్యారికేడ్లు ప్రమాదభూరితంగా మారాయి. వాహనాల రాకపోకలు సక్రమంగా సాగేందుకు వీలుగా ట్రాఫిక్ పోలీసులు రోడ్డు మధ్యలో తాత్కాలికంగా ఈ బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఇనుప బ్యారికేడ్ల కింది భాగం పాడైపోవడంతో అవి నిలబడడానికి వీలుగా ట్రాఫిక్ సిబ్బంది తాళ్లు కట్టారు. అయితే గాలి వానకు ఈ తాత్కాలిక బ్యారికేడ్లు తరచూ కింద పడిపోతూ ప్రమాద భూరితంగా మారాయని స్థానికులు తెలిపారు. ఇక్కడికి సమీపంలో చిన్న పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాల ఉందని, వారు పాఠశాలకు వచ్చే సమయంలో బ్యారికేడ్లు పిల్లల మీద పడితే వారికి గాయాలయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా బుధవారం ఉదయం కూడా ఈ బ్యారికేడ్లు ఒక్కసారిగా కింద పడిపోయాయని, ఆ సమయంలో అటుగా పిల్లలు రాకపోవడంతో ప్రమాదం తప్పిందని వారు తెలిపారు. ఈ విషయమై ట్రాఫిక్ సిబ్బంది దృష్టికి తీసుకొని పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.

# రుణమాఫీపై బీజేపీ నాయకుల నిలదీత

- వేధిక ముందు బైఠాయించి ధర్నా
- జంగయ్య యాదవ్ ను వేదిక పైకి వెళ్లకుండా అడ్డగింపు
- ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం వాయిదా





**ఘట్ కేసర్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో రైతు రుణమాఫీపై ఒకరిపై ఒక్కరు వాగ్వివిధానికి దిగటంతో సర్వసభ్య సమావేశం రసాభసాగా మారింది. బీజేపీ నాయకులు అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీయటంతో పోలీసులు అడ్డుకోవటాన్ని నిరసిస్తు వేధికముందు బైటాయించి ధర్నాకు దిగారు. దింతో సమావేశాన్ని అర్థాంతరంగా వాయిదా వేశారు. ఘట్ కేసర్ లో రైతు సేవా సహకార సంఘం సర్వ సభ్య సమావేశం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతు రాజకీయాలకు తావు లేకుండా ఏక కాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని, రైతులను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుందన్నారు. సుధీర్ రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకుని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు రైతులందరికి రుణమాఫీ జరుగలేదని వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తు ప్లే కార్డు పట్టుకుని నిరసనకు దిగారు. దీంతో మండల బీజేపీకి చెందిన రైతులు, నాయకులు సుదర్శన్ రెడ్డి కి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతు రైతులకు బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేసిన చేసిన తర్వాత మాట్లాడాలని సూచించారు. సమావేశాన్ని అడ్డుకోవటంతోపాటు మండల పరిధిలో ప్రతి రైతుకు వెంటనే రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫి అమలు కు అనేక కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. రైతులందరికి రుణమాఫి చేస్తున్నట్లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తు సుదర్శన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిలు ఆందోళనకు దిగటంతో పోలీసులు అదువులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని అడిగితే పోలీసులతో గొంతు నొక్కుతున్నట్లు ఆరోపించారు. రుణమాఫీ బే షరతుగా అమలు చేయాలి: ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీని బేషరతుగా అమలు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సహకారం సంఘం సర్వసభ్య సమావేశం అనంతరం వచ్చిన ఈటల రాజేందర్ విలేకరులతో మాట్లాడుతు ఘట్ కేసర్ మండలానికి చెందిన ప్రతి రైతుకు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ప్రభుత్వం ప్రకటించిన హామీలనే నేరవేర్చమని అడుగుతున్నారని చెప్పారు. పోలీసుల పహారాలో రైతుల సమావేశం పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతుల తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనజాలలేదని గుర్తు చేశారు. వేదిక పైకి వెళ్లకుండా వజ్రేష్ యాదవ్ ను అడ్డుకున్న రైతులు. ఘట్ కేసర్ లో జరిగిన రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ను వేదిక పైకి వెళ్లకుండా బీజేపీ, నాయకులు అడ్డుకున్నారు. సమావేశంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్ ను వేధిక పైకి ఆహ్వానించగా వెళుతున్న క్రమంలో బీజేపీ నాయకులు అడ్డుకుని ఏ హెూదాతో వెళుతున్నావని. వేదికపైకి ఎక్కే అర్హత లేదని విమర్శించటంతో వెంటనే వేదిక దిగి కింది వరుసలో కూర్చున్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పావని యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజేష్ యాదవ్, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయాధికారి బాసిత్, వైస్ చైర్మన్ అనంతరెడ్డి. డైరెక్టర్లు, కౌన్సిలర్లు, అయా శాఖల అధికారులు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ధరణి ఫిర్యాదులు పెండింగ్ లో ఉండకూడదు

- మునిపల్లి తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్





**సంగారెడ్డి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ప్రజలు అందించిన ధరణి దరఖస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుదవారం మునిపల్లి మండల తహసి ల్దార్ కార్యలయం, గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ బుదేరా డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీలు చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రెవెన్యూ కార్యలయం వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. అధికారుల వద్ద ఎలాంటి ఫైల్స్ పెండింగ్ ఉండరాదని తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్ ల వద్ద ధరణి అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని పేర్కొన్నారు. పెండింగ్ ఫైల్స్ జిల్లా ఉన్నతాధికారులకు ధరణి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అన్ని ఫైల్స్ ను పంపాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగుల పొందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అధిక వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మోడల్ స్కూల్ ను కళాశాలను కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మోడల్ పాఠశాల కళాశాలలో నాణ్యమైన బోధన అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం టీ.ఎస్. డబ్ల్యు ఆర్.ఎస్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతో ముఖ ముఖి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కళశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సిద్ధం కావడంతో మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని హాస్టర్ వార్డన్ సూచించారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మేలుకువలు నేర్పాలని తెలిపారు.భవిష్యత్తుపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో కిచెన్ రూము,డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో శానిటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, పచ్చదనం పెంపొందించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆశ, వైద్య అధికారులు, పంచాయత్ రాజ్ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ గేమ్స్ విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి ,చంద్రుగొండ, జూలూరుపాడు, జోన్ పరిధిలోని విద్యార్థులకు ఎర్రగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో ముఖ్యఅతిధిగా పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానోత్సవం చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

### ముస్తాబాద్ ఎస్సై గణేష్

**ముస్తాబాద్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ గణేష్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం 4 గంటలకు మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకొని బత్తుల గణేష్,కోల నితిన్,చిన్ని భానుచందర్ లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా దీన దయాల్ జయంతి ఉత్సవాలు




**మోత్కూరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** భారతీయ జనసంఘ వ్యవస్థాపకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాలను మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తాలో బుధవారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని అంత్యోదయ విధానాన్ని రూపొందించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్,పట్టణ నాయకులు చేకూరు మల్లేశం,ముత్తినేని తిరుమలేష్,కందుకూరి ప్రకాష్,ఎడ్ల రాము, నల్లమసిరెడ్డి,పోల్కం శివ నర్సయ్య,వారాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో దీన్ దయాళ్ జయంతి వేడుకలు



**తాండూరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో భారత్ జన సంఘ్ పూర్వ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ అప్పటి ప్రధాన నాయకులు స్వర్గీయ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమానికి సందర్శించి స్వర్గీయ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల శాంత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అధికారి చిన్నంగారి రమణ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం తన మిత్రబృందంతో కలిసి దృశ్యాలు వాళ్ళు కప్పి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలు జగన్నాథం మిత్రబృంధం కొండా రామారావు, పనుబాకం సురేష్,పాకాల కృష్ణమూర్తి ఆర్టిస్ట్ చంద్ర అలాగే పలువురు రాజకీయ నేతలు స్థానిక ప్రముఖులు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.**

*–తిరుపతి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):*

కార్మికుల పక్షపాతి బర్ధన్..

## బర్ధన్ శత జయంతి సభలో పోటు ప్రసాద్




**ఖమ్మం, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు అర్దేంద్ భూషన్ బర్టన్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. తుది శ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుడు చిరస్మరణీయుడన్నారు. బర్ధన్ శతజయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన శతజయంతి సభలో పాటు ప్రసాద్ మాట్లాడుతూ యుక్తవయస్సునుంచి వామపక్ష భావజాలాన్ని అలవర్చుకున్న బర్ధన్ ఎ.ఐ.ఎస్.ఎఫ్, జాతీయ అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేశారన్నారు. యువజన ఉద్యమాలలోను పనిచేసిన బర్ధన్ నాగపూర్ కేంద్రంగా భారత కమ్యూనిస్టుపార్టీ ఎ.ఐ.టి.యు.సి. నిర్మాణం కోసం పనిచేశారన్నారు. 1957-62 మధ్యకాలం నాగపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికై ప్రజల పక్షాన తన గొంతుకను వినిపించారని ప్రసాద్ తెలిపారు.నాగపూర్లో బీజేపీ మూకలను ఎదుర్కొని బలమైన ట్రేడయూనియన్లు నిర్మించారని కార్మిక హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన బర్టన్ ఇప్పటికీ ఆ ప్రాంతంలో నిత్యస్మరణీయుడని ఆయన తెలిపారు. బీహార్ బొగ్గగనులు పారిశ్రామిక ప్రాంతాలలో ఎ.ఐ.టి.యు.సి. కమ్యూనిస్టుపార్టీని ఒక బలమైన పార్టీ తీర్చిద్దిన బర్ధన్ ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా పనిచేశారని కమ్యూనిస్టుపార్టీకి 2వ తరం సిద్దాంత కర్తల్లో ఎ.బి. బర్టన్ ఒకరని ప్రసాద్ తెలిపారు. పలుపోరాటాలకు నాయకత్వం వహించిన ఆయన యు.పి.ఏ ప్రభుత్వ ఏర్పాటులో ప్రజా అనుకూలమైన ఆటవీహక్కుల చట్టం, సమాచారహక్కుచట్టం, పనికి ఆహారపథకం మొదలైనవి తీసుకరావడంలో కీలక పాత్ర పోషించారని ప్రసాద్ తెలిపారు. నిరంతరం కమ్యూనిస్టు ఉద్యమాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల కోసం కృషి చేయడమే బర్ధనక్కు మనమిచ్చే నివాళీ అని ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు. కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గసభ్యులు బి.జి.క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు,రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మీనారాయణ,పగిడిపల్లి ఏసు, యానాలి సాంబశివరెడ్డి, తూము రోషన్ కుమార్,యంగల ఆనందరావు, ఎస్.కె. సైదా, పి.మోహన్ రావు, జ్వాల నర్సింహారావు, మేకల రవికుమార్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



**ప్రతాప్ సింగారం సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 26వ తేదీ గురువారం కొత్త సర్వీసుల విడుదలలు కారణంగా 11కేవీ ప్రతాప్ సింగారం ఫీడర్ కారణంగా 33/11కేవీ ప్రతాప్ సింగారం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు పీర్జాదిగూడ ఏ ఈ సత్యనారాయణ రెడ్డి ఊపిరి ఘటనలో తెలిపారు. ఆ సమయంలో ముత్తువెల్లి గూడ,హిల్స్ వ్యూ కాలనీ, డ్రీమ్ హెూమ్స్ కాలనీ,శ్రీధ హెూమ్స్,దేవిశ్రీ హెూమ్స్,మహేశ్వరి కాలనీ, కాచవని సింగారం,ఆర్టీసీ కాలనీ,బృందావన్ కాలనీ మొదలగు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు వ్యాపారస్తులు ఆ సిబ్బందితో సహకరించాలని పిర్జాదిగూడ ఏ ఈ సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.**

*–మేడిపల్లి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):*

వరద సాయంలోనూ అవినీతి..

## తహశిల్దార్ కార్యాలయం ముందు బాధితుల నిరసన



**మధిర, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయంగా 16,500 రూపాయలు అందిస్తుంటే నిజమైన అర్హులను గుర్తించడంలో అధికారుల విఫలమయ్యారన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,సిపిఎం మధిర మండల కార్యదర్శి మంద సైదులు.బుధవారం మధిర తహశిల్దార్ కార్యాలయం ఎదుట వరద బాధితులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారీ వర్షాలకు మండలంలోని తొండలగోపరం గ్రామపంచాయతీ వర్షానికి నీట మునిగిన ఇండ్లకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం కొంతమంది అర్హుల పేర్లతోపాటునష్టపోయినబాధితులకికాకుండకొందరి పెద్దమనుషులనూ లబ్ధిదారులుగా ఎంపిక చేయటం దురదృష్టకరమని అన్నారు. పూర్తి అర్హత ఉండి నష్టపోయిన వారిని సక్రమైన పద్ధతిలో ఎంపిక చేయకుండా అవినీతికి పాల్పడ్డ అధికారులపై చట్ట పరమైన చర్య తీసుకోవాలని,నిజమైన లబ్ధిదారులకి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.బాధితులకు న్యాయం చేయని పక్షంలో మండల వ్యాప్తంగా వరద బాధితులను సమీకరించి ఆహాశిల్దార్ కార్యాలయం ముట్టడి చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.ఈ సంధ్భంగా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో వినతిపత్రం తీసుకొని వరద బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ రీ సర్వే చేసి లబ్ధిదారుల్ని గుర్తించి న్యాయం చేస్తామని ఇట్టి విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దాల ప్రభాకర్,తెలప్రోలు రాధాకృష్ణ, పల్లేకంటి విల్సన్, సుధాకర్, కొండయ్య శివ,శ్రీను,గోపి, వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు వైద్య సలహాలు పాటించాలి

### టీబీ నోడల్ అధికారి జయప్రకాశ్



**రాజోలి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలు శిశువులు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. బుధవారం ఆయన రాజోలి మండల కేంద్రము లోని సబ్ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు గురించి వారికి అవగాహన కల్పించారు. ప్రతి ఆశా కార్యకర్త గర్భిణీ స్త్రీలను శిశువులను టీకా కేంద్రము నకు తరలించి టీకాలు ఇప్పించాలని ఆయన అన్నారు. వ్యాధి నిరోధక టీకాలు తీసుకున్న తరువాత తిరిగి రెండవ డోస్ ఎప్పుడు, ఎక్కడ వేయించుకోవాలో వారికి వివరంగా చెప్పాలని ఆయన అన్నారు. గర్భిణి స్త్రీలు టికాలతో పాటుగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని దానితో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని ఆయన మాట్లాడుతూ తెలిపారు. బరువు పనులు చేయరాదని, ఆకు కూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి అని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటి దగ్గర కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలని ఆయన చెప్పారు. అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన అన్నారు.

## గూడూరు పిఆర్టియు నూతన కార్యవర్గం

- అధ్యక్షుడుగా ఎస్.రవిచంద్ర
- ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు ఎన్నిక





**వరంగల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గూడూరు మండలం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ పిఆర్టియు గూడూర్ మండల శాఖ అధ్యక్షులు ఊక లక్ష్మయ్య అధ్యక్షతన 2021 - 2024 కి సంబంధించి సర్వసభ్య సమావేశం బుధవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, జిల్లా బాధ్యులు హేల్య, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు గోపాల శ్రీధర్, సూరం భాస్కర్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో గూడూరు మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు కార్యదర్శి వేదికను సమర్పించగా కార్యవర్గం ప్రాథమిక సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించనైనది. జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ పీ ఆర్ టీ యు ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, హక్కులను సాధించడంలో యూనియన్ పోరాటపటమను వివరించారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను, పెండింగ్ డి.ఎ లను దసరా కానుకగా విడుదల చేయాలని, పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ సమావేశానికి అధిక సంఖ్యలో హాజరైన ప్రాథమిక సభ్యులు ముఖ్యంగా మహిళా సభ్యులను చూసి ఆనందాన్ని వ్యక్తపరిచి, హక్కులతో పాటు, బాధ్యతలపట్ల కూడా శ్రమించాలని చెప్పారు. అనంతరం పాత కార్యవర్గాన్ని రద్దు పరుస్తూ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది ఎన్నికల అధికారులుగా కళ్లెం వెంకట రెడ్డి భూక్య రాంజీ 2024-2027 కాలానికి గాను నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాబడింది. మండల అధ్యక్షులుగా ఎస్.రవిచంద్ర, మండల ప్రధాన కార్యదర్శిగా మండల వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులుగా వాంకుడోతు గోపీనాథ్ మహిళా ఉపాధ్యక్షురాలిగా సిహెచ్. అనిత మహిళా కార్యదర్శిగా గట్టు రజిత కార్యదర్శులుగా గోపి, మనోహర్ ఎంపికైనారు. నూతన కార్యవర్గాన్ని మాజీ ఎం ఎన్ ఓ చీర బిక్షపతి, ఎంఈఓ జె రవికుమార్ మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఏ ఫరూక్ పి సుజాత ,కేజీబీవీ ఎస్.ఓ సునీత మండలంలోని ఉపాధ్యాయులు చింతా బాలయ్య దిడ్డి అనిల్ కుమార్, శరత్ బాబు, ఎస్ శ్రీనివాస్, నీరజ, శ్రీధర్, బాల మురళీధర్, సక్రు, బి.శ్రీనివాస్, నీలం రమేష్, మనుగొండ రమేష్, మనోహర్, లక్షపతి, చంద్రమౌళి, కృష్ణమూర్తి తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.



**గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సక్రం, గాయపడగా 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ములకలపల్లి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్ బుధవారం మండలంలోని దుబ్బ తండా బూరుగుపాడు ఉయ్యాలవాడ గ్రామాలలో పర్యటించి దుబ్బ తండ గ్రామానికి చెందిన అజ్మీర సక్రంకు, బూరుగుపాడు గ్రామంలో ములకలపల్లి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా మృతుడు తల్లి ములకలపల్లి రాములమ్మ కొడుకులు నరేష్ సురేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి రామారావు మంద రామారావు పిట్టల సర్వేశ్ ఎడమ కంటి రవి అభి దుబ్బ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ వెంకన్న భూక్య రవి అజ్మీర రామ్లాల్ బూరుగుపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు నందిగామ వెంకటరెడ్డి, గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు దబ్బ అజయ్ నందిగామ రామ్ రెడ్డి చింత రెడ్డి అనంతరెడ్డి కడియాల సతీష్. వేల్పుల సందీప్ నల్ల సురేష్ ఆదిమల్ల సైదులు ఎనగాల గోపయ్య లింగన్నోయిన వెంకటేష్. చిట్టూరి రామయ్య పాల్గొన్నారు.**

*–డోర్నకల్, సెప్టెంబర్ 24 (నిఘా న్యూస్):*



పేదల సొంతింటి కలను నిజం చేయడంలో నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. పనుల పురోగతిపై లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ ప్రగతిని సాధించకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్లో గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత అధికారులు గుత్తేదారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎమినిటీస్ సెక్రటరీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

*-విశాఖపట్నం, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):*

# పారిశుద్ధ్య పనులపై సమీక్ష.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య అంశంలో గ్రిప్ కొంత కోల్పోతున్నామని, పట్టణాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు.పట్టణాల ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద చెత్త ఉంటే మనం ఎంత ప్రయత్నం చేసినా పట్టణ పారిశుద్ధ్యానికి మంచి పేరు రాదని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని,భూమి అందుబాటులో ఉంటే వెంటనే డంప్ షెడ్ కు సిసి రోడ్డు వేయాలని,భూమి లేని పక్షంలో భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీ నుంచి రోజుకు ఎంత చెత్త వస్తుందో అంచనాలు రూపొందించాలని,దీనికి అనుగుణంగా డంప్ షెడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.డంప్ షెడ్ వద్ద సెగ్రిగేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఇంటి నుంచి డంప్ యార్డ్ వరకు తడి, పొడి చెత్త



సెగ్రిగేట్ చేసేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కల్పన, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించిన తర్వాత క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థులు,స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మొదలగు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు.పట్టణాల్లో చెత్త అధికంగా ఉండే స్పాట్స్ లలో 15 స్పాట్స్ ను గుర్తించి వాటిని ముందుగా శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు.మున్సిపాలిటీలలో మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలిసేలా చూడాలని,శుభ్రం చేసిన ప్రాంతాల ఫోటోలు శుభ్రం చేయడానికి ముందు, తర్వాత తీసి వాటిని ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల చెత్త తొలగింపుకు వారితో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు.పట్టణాల్లోని పారిశుద్ధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించాలని అన్నారు.జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు,ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను వసూలుపై శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో చేయాలని,అదే విధంగా స్థానిక పరిస్థితుల ఆధారంగా వాణిజ్య వ్యాపార సంస్థల ప్రాపర్టీ టాక్స్ రివాల్యుయేషన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు.అంతకు ముందు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు,ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతినీ అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవి బాబు, అహ్మద్ షఫీఉల్లా, వేణు,మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కావలివారిపల్లిలో పొలం పిలుస్తోంది రా కదిలి రా ..



**చంద్రగిరి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** పాకాల మండలం కావలివారిపల్లి పంచాయతీ కార్యాలయంలో పొలం పిలుస్తోంది రా కదిలి రా కార్యక్రమం సర్పంచ్ చంగల్ రాయలు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపి సీనియర్ నాయకులు బొల్లినేని మహేష్ కుమార్,టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి విచ్చేసారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మోహన్ కుమారి మాట్లాడుతూ మన ప్రాంతంలో గల పశువుల గురించి,వాటికి అమలు పరుస్తున్నటువంటి ఇన్సూరెన్స్,విత్తనాలు సరఫరా సబ్సిడీ లబ్ధి గురించి తెలియజేశారు. అగ్రికల్చరల్ అధికారి రవి పొలంబడి కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,టీడీపి నేత మహేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎన్.డి.ఎ కూటమి ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు అనిల్ కుమార్, జగదీష్, చిట్టిబాబు, బాలరాజు, తిమ్మయ్య,సాంబయ్య,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం నుంచి అయ్యప్ప స్వామి మాల ధారణ

### ప్రతి ఏటలాగే రెండు విడతలుగా ఇరుముడి కార్యక్రమం



**పెబ్బేరు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి ఏటా కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి 41 రోజులు మండల కాలం పూర్తి చేసుకొని ఇరుముడితో బయలుదేరుతారు. అలాగే ఈ సంవత్సరం కూడా కార్తీక మాసం నవంబర్ 2వతేది రోజు నుంచి పెబ్బేరులో మొదటి విడుతగ అయ్యప్ప స్వామి కార్తీకమాసం దీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఇరుముడి డిసెంబర్ 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.పట్టణం అభివృద్ధి చెందడంతో భక్తులు తాకిడి ఎక్కువగా ఉండటంతో కొన్ని సంవత్సరాల నుంచి రెండు విడుదలగా శబరిమల యాత్ర చేయుచున్నారు. ఈ సంవత్సరం 2వ బ్యాచ్ నవంబర్ 20వ తేదీ నుంచి 25 వరకు ఉంటుంది జనవరి 9వ తేదీ రోజున ఇరుముడి కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. రెండోవ బ్యాచ్ వెళ్లేవారు ఈ సంవత్సరం దివ్య మకర జ్యోతి దర్శనం"కు వెళుతున్నట్లు తెలియజేశారు. తెలుగు రెండు రాష్ట్రాలలో కార్తీక మాసం నుంచి మాలాధారణ దీక్ష 41 రోజు దీక్ష చేస్తారు. అయ్యప్పస్వామి దీక్ష గురుస్వాములు సూచన మేరకు కార్తీక మాసం మొదటి రోజు నుంచి అన్నప్రసాద విత్తరణ ప్రారంభం ఆనవాయితీ. శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నవంబర్ 2 వ తేది నుంచి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఆలయ మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం కూడా డిసెంబర్ 15 వ తేదిన ఉంటుందని తెలియజేశారు. డిసెంబర్ 15వ తేదిని దృష్టిలో పెట్టుకుని మాల ధారణ వేసుకుని స్వాములు సంవత్సరముకు ఒకేసారి జరిగే అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి దీక్షలో ఉంటు అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవర్ధన చారి, ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే.ఈశ్వర్, అన్న ప్రసాద వితరణ కమిటీ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్ గౌడ్, అఖిలభారత దీక్ష ప్రచార సమితి జిల్లా సంస్కృతిక విభాగం కన్వీనర్ మేకల.ఎల్లయ్య, జిల్లా వర్కింగ్ కమిటీ కన్వీనర్ జి.బాలవర్ధన్, మండల అధ్యక్షులు ప్రదీప్ గౌడ్, కమిటీ సభ్యులు దామోదర్, శాంతన్న, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు




## వేములవాడ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఆది

**వేములవాడ, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** రానున్న బతుకమ్మ, దసరా పండగ ఉత్సవాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని రానున్న దసరా బతకమ్మ దీపావళి పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలు ప్రభుత్వం తరఫున చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారులు, ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలి. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రతి వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేల చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సూచనలను సలహాలు పాటిస్తూ ముందుకు పోవాలన్నారు. ఇంటి నిర్మాణ పర్మిషన్ విషయంలో అధికారులు జాప్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. అనుమతుల మంజూరు విషయంలో ఏమైనా ఇబ్బందులు వస్తే పై అధికారులను సంప్రదించాలన్నారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లతో, గ్రామ కార్యదర్శులతో గ్రామాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.వారు చేపడుతున్న పనులు, శానిటేషన్, విద్యుత్ దీపాలు, ఇంటి నిర్మాణ పర్మిషన్ లు,పెండింగ్ పనుల వివరాలపై ఆరా తీశారు. ప్రతీ రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వీధిలైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శుల పేర్లు, ఫోన్ నెంబర్లతో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ వ్యవస్థలో ఉన్నా విదులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. రానున్న బతుకమ్మ దసరా పండగ నాటికి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ డీపీఓ శేషాద్రి, డీఎల్పీఓ గీత, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలోని కళాక్షేత్రానికి చుక్క సత్తయ్య పేరు పెట్టాలి

### రాష్ట్ర కురుమ సంఘ ఒగ్గు కళాకారుల సంఘం నాయకుల విజ్ఞప్తి



**వరంగల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** హనుమకొండలో నిర్మించిన కళాక్షేత్రానికి డాక్టర్ చుక్క సత్తయ్య పేరు పెట్టాలని కురుమ సంఘం నాయకులు ఒగ్గు కళాకారులు వినతి పత్రం ఇవ్వడానికి తెలంగాణ కురుమ సంఘం ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి తెలంగాణ కురుమ సంఘం నాయకులు తెలంగాణ తెలంగాణ ఒగ్గు కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు, బహుజన కులాల తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ, ఒగ్గు సంఘం అధ్యక్షులు ధర్మయ్య కురుమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఒగ్గు రవి కురుమ ఉపాధ్యక్షులు ఒగ్గు మధు కురుమ చుక్కా సత్తయ్య వారసుడు ఒగ్గు ఆంజనేయులు కురుమ, ఉప్పల్ నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు రేవు కిష్టయ్య కురుమ, చౌదరపల్లి పర్వతాలు కురుమ ప్రధాన కార్యదర్శి, కురుమ, బాల్ద మల్లేశం కురుమ జనగాం పట్టణ కురుమ అధ్యక్షులు జూకంటి శ్రీశైలం కురుమ ప్రధాన కార్యదర్శి, కురుమ ఉపాధ్యక్షులు, మొటే లింగయ్య పెద్ద కురుమ, మంగ బాలరాజు కురుమ, రేవెల్లి రామచంద్రర్ కురుమ, బోళ్ల మల్లయ్య కురుమ, మాణిక్యపురం కురుమ సంఘం అధ్యక్షులు చౌదరపల్లి ఎల్లయ్య కురుమ, బుగ్గ సత్తయ్య కురుమ, బడికె శ్రీనివాస్ కురుమ, బండ బీరయ్య కురుమ, చౌదరపల్లి బిక్షపతి కురుమ, చౌదరపల్లి కరుణాకర్ కురుమ, కడకంచి భాను ప్రసాద్ కురుమ, దూసరి నాగరాజు, ముదిగిరి ఓదెలు కురుమ, అన్న రాజు కురుమ, పోతరాజు రమేష్ కురుమ, సిద్ధిరాముల కురుమ, ఎగేటి సుధాకర్ కురుమ, కందారపు సిద్ధులు కురుమ, తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

## ఎల్లమ్మ గుడిలో లైట్లు ఏర్పాటు




**ముస్తాబాద్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు అధ్వర్యంలో ఎల్లమ్మ గుడి వద్ద ఎస్ డి ఎఫ్ నిధుల కింద నూతన ఐమాస్ లైట్ ను ప్రారంభించడం జరిగింది. లైట్ల ఏర్పాటుకు సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డిలకు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, అరుట్ల మహేష్ లకు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉచ్చిడి బాల్రెడ్డి, యూత్ అధ్యక్షుడు రంజాన్ నరేష్, యువ నాయకులు మిరుదొడ్డి భాను,ముచ్చర్ల శ్రీనివాస్,దుబ్బాక రాజు, బాలసాని శ్రీనివాస్, పోతారం నవీన్, దాప మహేష్, సోషల్ మీడియా వంశీ గౌడ్, (నయీమ్) నవీన్,గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోమాతల కడుపు కొట్టిన అధికారులు

### మాజీ ఈవో జవహర్ రెడ్డి పాత్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

**తిరుపతి, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** వైసిపి పాలనలో టిటిడి అధికారులకి ధనదాహానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. చివరికి టీటీడీ ఆధ్వర్యంలోని గోశాలలో ఉన్న గోవులకు అందించే దానాను కూడా వదిలిపెట్టకుండా,అత్యంత నాసిరకమైనటువంటి దానాను గోవులకు అందించి, చివరికి గోమాతలు కడుపు కూడా కొట్టారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా,సప్తగిరి ప్రసాద్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నోరు తెరిచి చెప్పుకోలేని మూగజీవాల జీవితాలతో కూడా చెలగాటమాడుకున్నారు. ఒకపక్క కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం చేసి, స్వామి వారి భక్తుల మనోభావాన్ని దెబ్బతీశారు.ఈ విషయమై ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఆందోళన చేస్తున్నారు. చివరికి గోమాతల కడుపు కూడా కొట్టారు .ఇందుకు ప్రధాన కర్త ,కర్మ, క్రియ మాజీ కార్యనిర్వహణాధికారి జవహర్ రెడ్డి, ధర్మారెడ్డి, మీరు దానా సరఫరా చేసే కాంట్రాక్టర్ తో కుమ్మక్కయి, నాసిరకమైన దానాను, మందుల్ని గోమాతలకు అందించలేదని అఖిలాండ వద్ద ప్రమాణం చేసే దమ్ముందా.ప్రపంచ ప్రఖ్యాతి గాంచినటువంటి హిందూ ధర్మానికి క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గోశాలలో పశువులను కాపాడుతున్నారు. కానీ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జవహర్ రెడ్డి, ధర్మారెడ్డి ఉన్నప్పుడు వాళ్లకు కావాల్సినటువంటి సొంత సామాజిక వర్గం చెందిన కాంట్రాక్టర్లకి దానా సరఫరా చేసేటువంటి కాంట్రాక్ట్ ని అప్పగించడం జరిగింది. కానీ వారు మూగజీవాలకి అత్యంత నాసిరకమైనటువంటి దానా ను సరఫరా చేసి మూగజీవాలు ఆకలితో ఆటలాడుకున్నారు. పశువుల బరువు తగ్గట్టు దానాను అందించవలసి ఉండగా, తక్కువ మోతాదులో దానానందించి ఎక్కువగా దానా పెట్టినట్లు తప్పుడు లెక్కలు సృష్టించి, బిల్లును డ్రా చేసుకొని దిగ మింగినారు.మూగజీవాలకి కడుపునిండా దానా కూడా సరఫరా చేయకుండా తక్కువ మొత్తంలో దానా సరఫరా చేసి ఎక్కువ మొత్తంలో దానా సరఫరా చేసినట్టు లెక్కలు రాసుకున్నారు. ముఖ్యంగా హై క్వాలిటీ ప్రోటీన్ ఫీడ్ పేరుతో 26 రూపాయలకి అందుబాటులో ఉండేటువంటి దానాన్ని 35 రూపాయలకి కొనుగోలు చేసి టీటీడీ ఆదాయానికి గండి కొట్టినటువంటి పరిస్థితి. దానా సరఫరా చేసేది, దాణా యొక్క నాణ్యతను పరిశీలించే సంస్థ రెండు ఒకరే కావటంతో వారే అత్యంత నాసిరకమైనటువంటి దానాన్ని టిటిడి ఆధ్వర్యంలోని గోవులకి సరఫరా చేసి సొమ్ము చేసుకున్నారు. టీటీడీ గోశాలలో ఉన్నటువంటి గోవులన్నీ కూడా భక్తులు మొక్కుబడితో చెల్లించుకోవడంలో భాగంగా స్వామివారికి దానం చేశారు. కానీ ఈరోజు గోవులు పరిస్థితి అత్యంత దైన్యంగా ఉంది. కావున ఇప్పటికైనా ఎంతో పవిత్రమైన టువంటి గోవులకి నాణ్యమైనటువంటి, కావలసినంత దానాన్ని అందించాలని, అదేవిధంగా గోవులకు కావలసినటువంటి మందులు కూడా నాణ్యమైనటువంటి మందులు




అందించాలని తెలుగుదేశం పార్టీ పక్షాన దానపైన, మందులపైన కూడా ల్యాబ్ టెస్టింగ్ చేయించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాము. ప్రెస్ మీట్ లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, ఎస్సీ సెల్ నాయకులు సురేష్, రవి పాల్గొన్నారు.



# ఇండోర్‌లో పర్యటించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు

**ఉప్పల్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి కార్పొరేటర్ల స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ ఇండోర్ ప్రాంతంలో కార్పొరేటర్ల బృందం పర్యటించారు. ఇండోర్ మేయర్ భార్గవ్ ని కలిసి మున్సిపల్ కార్పొరేషన్‌లో వారితో సమావేశం నిర్వహించి అక్కడ చెత్త సేకరణ, ప్రాసెసింగ్ విధానాలపై చర్చించడం జరిగింది. ఇండోర్ సిటీ స్వచ్ఛతలో ప్రధమ స్థానంలో నిలిచి 7సార్లు జాతీయ అవార్డులు గెలుచుకుంది. కాబట్టి మేయర్ బృందం అధికారులతో స్వచ్ఛత సాధించే అంశాలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో పాటు హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మీర్పేట్ హెచ్ బీ కాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలు ఉన్నారు.

# విద్యార్థులతో... వంట పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు



**నారాయణపేట, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని పెద్ద జట్రం గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థితో పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు. చదువు కోసం వచ్చిన విద్యార్థితో ఉపాధ్యాయులు దగ్గరుండి వంట పనులు చేయించడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతుంది. జిల్లా అధికారులు ఈ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# బుంగలు పడిన చెరువులకు మరమ్మతులు



**తూప్రాన్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను తూప్రాన్ మండలంలోని నరసంపల్లి గ్రామ పరిధిలోని చంద్రమ్మ చెరువు, రాగి చెరువులకు బుంగలు పడ్డాయి, ఇది తెలుసుకున్న గ్రామ నాయకులు జింక మల్లేష్ తన సొంత నిధులను వెచ్చించి బుంగలను పూడిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈయనతో పాటు గ్రామంలోని పెద్దలు రైతులు సహాయంతో జెసిబిలను ఏర్పాటుచేసి తలో చేయివేసి బుంగలను పూడ్చడంతో వృధాగా పోతున్న చెరువుల నీటికి అడ్డుకట్ట పడడంతో గ్రామంలోని రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## జగన్ పై కోపంతో...

# కడపకు అన్యాయం చేస్తున్న బాబు

- కడప ఎంఎస్ఎంఈని అమరావతికి తరలించవద్దు
- అవసరమైతే అమరావతిలో మరొకటి పెట్టండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప,సెప్టెంబర్25 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో ఆర్డర్ పేరిట విడుదల చేసిన, కడప జిల్లా కొప్పర్తి మేఘ ఇండస్ట్రియల్ హబ్ అనుసంధానంగా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ, టెస్టింగ్ సెంటర్. (ఎం.ఎస్.ఎం.ఈ.) కేంద్ర ప్రభుత్వం ఇస్తే దానిని రాష్ట్ర ప్రభుత్వం క్యాపిటల్ డెవలప్మెంట్ అథారిటీ అమరావతికి తరలించడం జగన్ పై కోపంతో కడపను శపిస్తున్న బాబు వైఖరి క్షమించరానిదని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, కె.శ్రీనివాసు రెడ్డి సంయుక్తంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్మీట్లో వారు విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వై.యస్.రాజశేఖర్ రెడ్డి సీ.ఎం.గా ఉన్నప్పుడు రాయలసీమ నడివోడ్డయిన కడప జిల్లాలో,ఈ ప్రాంత దీర్ఘకాల కరువు తీర ప్రాంతంగా ఉన్నందున ఉపాధి అవకాశాల కోసం కొప్పర్తి మెఘా ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రయత్నించారని, ఆ తర్వాత కొప్పర్తి హబ్ ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్బును అభివృద్ధి చేస్తామని 2024- 25 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల్లో కూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావన చేశారని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్బకు అనుసంధానంగా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఎం.ఎస్.ఎం.ఈ.) ను చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసైన సీ.ఎం.గా ఈ ప్రాంత నిరుద్యోగ విద్యావంతులైన యువతి, యువకులకు 17రంగాల్లో ఉచిత స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వటానికి ఏర్పాటు చేసిన కేంద్రా ప్రభుత్వం అమరావతికి తీసుకెళ్లడం దురదృష్టకరమన్నారు. అవసరమైతే అమరావతిలో మరో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అంతేగాని కడప నుండి అమరావతి క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కి తీసుకెళ్లడం వై.ఎస్. కుటుంబంపై ఉన్న ద్వేషంతో కడప జిల్లాకు, ఈ ప్రాంత ప్రజలకు, రాయలసీమ కరువు పీడిత ప్రాంత నిరుద్యోగులకు అన్యాయం తీవ్రంగా చేయడమేనని వారు విమర్శించారు.

# నేటి నుంచి మూసీ పరివాహక కబ్జాలపై సర్వే

## సైదాబాద్ ఎమ్మార్వో జయశ్రీకి బాధ్యతల అప్పగింత



**అంబర్‌పేట్, సెప్టెంబర్ 25(నిఘా న్యూస్)** మూసీ నది అభివృద్ధి ప్రాజెక్ట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. ఇందులో భాగంగా మూసీ రివర్ బెడ్(నదిగర్భం)లో ఉన్న ఇండ్ల సర్వేకు ముందడుగు పడింది. గురువారం నుండి మూసీ నది పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల బృందం పర్యటించి అక్కడ వెలసిన అక్రమ నిర్మాణాలను పరిశీలించనున్నారు. ఆయా ప్రాంతాల్లోని నివాస గృహాలు, వ్యాపార సముదాయాలకు సంబంధించిన అనుమతుల వివరాలను అధికారులు సేకరించనున్నారు. అంబర్ పేట మండల పరిధిలో గల మూసీ నది రివర్ బెడ్ లో ఇండ్లను గుర్తించేందుకు సైదాబాద్ తహశీల్దార్ జయశ్రీకి జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. సైదాబాద్, ఆసీఫ్ నగర్, అంబర్ పేట ఈ మూడు మండలాల పరిధిలో ఉన్న మూసీ రివర్ బెడ్‌లోని ఇండ్ల సర్వేను సైదాబాద్ తహసిల్దార్ జయశ్రీ సిబ్బందితో కలిసి చేపట్టనున్నారు. గురువారం ఉదయం నుంచి అంబర్ పేట మండలంలో ఈ సర్వే మొదలు కానుంది. ఇండ్లల్లో ఎవరెవరు ఉన్నారో వారి పేర్లు తెలుసుకునేందుకు ఈ ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నారు. అంబర్ పేట మండల పరిధిలోని న్యూతులసీ రాంనగర్(లంక బస్తీ), కమలానగర్, న్యూ అంబేద్కర్ నగర్, దుర్గానగర్,అలీ కేఫ్ రెడ్డి చికెన్ లైన్ తదితర ప్రాంతాల్లో అధికారులు ఈ సర్వే నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే బాధితులకు పునరావాసం ఎక్కడ కల్పిస్తున్నారనే వివరాలు కూడా ఇవ్వనున్నారు. మొదట రివర్ బెడ్ లో ఉన్న ఇండ్ల బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుంది. పునరావాసం కల్పించిన తరువాత ఆక్రమణలను తొలగించనున్నారు. అర్హులైన ప్రతి ఒక్క బాధితుడికి చట్ట ప్రకారం నష్టపరిహారం, పునరావాసం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. పునరావాస ప్రక్రియ కొలిక్కి వచ్చిన తర్వాత కూల్చివేతల ప్రక్రియను హైడ్రాకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పోలీసులపై విహెచ్‌పి నేతల ఫిర్యాదు

- ఓయూ ఏసిపి,నల్లకుంట సిఐలపై చర్యలు తీసుకోండి
- హైదరాబాద్ సిపిని కలిసి వినతి పత్రం సమర్పించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి, విహెచ్ పి ప్రతినిధులు



**అంబర్‌పేట, సెప్టెంబర్ 25(నిఘా న్యూస్):** సామూహిక వినాయక నిమజ్జనం సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు రంజిత్ రెడ్డి , విహెచ్ పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణ ముదిరాజ్ ల ను ఆకారణంగా లాఠీలతో తీవ్రంగా కొట్టిన ఓయూ ఏసిపి జి. జగన్, నల్లకుంట ఇన్స్పెక్టర్ బి. జగదీశ్వరరావు, పోలీస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ నాయకులు పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యదర్శి నాయిని బుచ్చిరెడ్డి, విహెచ్ పి జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, ఉత్సవ సమితి అంబర్ పేట్ నియోజకవర్గం కో కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ లు బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ నెల 18వ తేదీ తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో ఈ ఘటన జరిగిందని వారు సిపికి వివరించారు. టాస్కర్ వాహనంలో వినాయక విగ్రహాన్ని తీసుకు వెళుతున్న రమణ ముదిరాజును ముందుగా పోలీసులు కొట్టినారని, దీనిని తన సెల్ ఫోన్ లో వీడియో తీయడానికి రంజిత్ రెడ్డి ప్రయత్నించగా ఆయనను కూడా పోలీసులు లాఠీలతో కొట్టినారని తెలిపారు. పోలీసులు లాఠీలతో కొడుతున్న సిసి ఫుటేజ్ ను వారు సిపికి అందజేశారు. ఈ ఘటనపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటానని సిపి తమకు హామీ ఇచ్చినట్లు వారు మీడియాకు తెలిపారు.

# కాంగ్రెస్ నేతల బోగస్ లే అవుట్

## అమాయకులను మోసం చేశారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఘట్కేసర్ బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్



**కాచివానిసింగారం, సెప్టెంబర్25 (నిఘా న్యూస్):** కాచివాని సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో రెండు సంవత్సరాల క్రితం హెచ్ఎండిఏ లే అవుట్ పేరుతో కొందరు కాంగ్రెస్ నేతలు బోగస్ లే అవుట్ సృష్టించి అమాయకులను మోసం చేశారని ఘట్కేసర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 67 పరిధిలో కచ్చా లేఅవుట్ సృష్టించి హెచ్ఎండిఏ అనుమతులు వస్తున్నాయని ప్రజలను నమ్మించి ప్లాట్లను అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. ప్లాట్లను కొని రెండు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు మంజూరు కాకపోవడం పట్ల కొనుగోలుదారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నిర్మాణాలు చేపడుదాం అనుకుంటే పంచాయతీ అనుమతులు దొరకడం లేదని, అదే సమయంలో అక్రమ నిర్మాణాలను కాంగ్రెస్ నేతలు ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. బోగస్ లేఅవుట్ ను సృష్టించి అమాయకులను మోసం చేసిన నేతలపై తగు చర్యలు తీసుకోవాలని బిజెపి ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన ఇండ్లు సీజ్



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 25(నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామం సర్వే నం.143లో కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి నిర్మాణాలను చేపడుతున్న ఐదు గృహ నిర్మాణాలను బుధవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి, ఏసిపి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధికి రూట్ మ్యాప్




**విశాఖపట్నం, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** 2047 నాటికి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హెూటల్‌లో నిర్వహించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ కు మంత్రి లోకేష్ హాజరయ్యారు. అన్ని విధాల నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

# బహుజన బతకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** దేశంలో స్త్రీలపై అత్యాచారాలు, హత్యాకాండ తీరమవుతున్న సమయంలో స్త్రీల ఆత్మరక్షణ, హక్కులను చాటిచెబుతూ బహుజన బతుకమ్మ కార్యక్రమం జరుగుతుందని అరుణోదయ విమలక్క, ప్రొఫెసర్ లక్ష్మీలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద బహుజన బతకమ్మ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి-పార్వతి అంటూ ఘనంగా చాటుతూ, అటు ప్రకృతి విధ్వంసం, ఇటు స్త్రీలపై అత్యాచారాలు ఆగడం లేదన్నారు.



# అవినీతిపై చర్చించడం కాదు.. ప్రశ్నించడం నేర్పించండి

- నిజాయితీపరులను ప్రోత్సహిస్తేనే అవినీతి పీడ విరగడవుతుంది
- నిజాయితీ అధికారులను సన్మానించిన ఆర్పి పట్నాయక్



**కర్నూలు, సెప్టెంబర్ 25 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాలలో గత పధ్నాలుగు సంవత్సరాలుగా సమాజంలో అవినీతి రహిత సమాజంగా పనిచేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రభుత్వ శాఖల లో పనిచేసిన, పనిచేస్తున్న నిజాయితీ అధికారుల ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా కేంద్రంలోని సస్య హెూటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ రాయలసీమ కో ఆర్డినేటర్ నారాయణ అధ్యక్షత వహించగా ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ అధికారి ప్రవర్తన ఏలా ఉందో ప్రజలు చెప్పాలి. అవినీతి నిర్మూలనకు టెక్నాలజీని ఉపయోగించి బయటికి రావాలి. ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరగాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ సమాజంలో అవినీతి జరుగుతుందని ప్రతి ఒక్కరు అంటుంటారు. కాని కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ గతంలో నిజాయితీగా పనిచేసిన రాజకీయనాయకులను, నిజాయితీగా గ్రామ అభివృద్ధికి కోసం పనిచేసిన సర్పంచులను సత్కరించాం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు, నాలుగు నెలల నుంచి నీతిగా, నిజాయితీగా పనిచేసిన అధికారుల వివరాలను సేకరించి వారిని ఆత్మీయ సత్కారం పేరుతో సన్మానించారు.

## నిజాయితీ అధికారులకు సత్కారం

అదురు శివుడు వార్డెన్ బిసి వెల్ఫేర్ అదోని, అబ్దుల్ సలాం అడిషనల్ డిపిఎం అగ్రికల్చర్, ఎస్ మహబూబ్ బాషా- పోలీస్ శాఖ, వెంకటేశ్వర్లు- ఎసి వెల్ఫేర్, టి అబ్దుల్ సలాం- వ్యవసాయ శాఖ (ప్రకృతి వ్యవసాయ విభాగం), ఎం రవి- విద్యాశాఖ, టి ప్రసాదరావు-ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వెంకట స్వామి నాయక్- సెరికల్చర్ డిపార్ట్మెంట్, పి వెంకట్ నాయుడు- పంచాయతీరాజ్ శాఖ, కె జోనతన్- హెల్త్ డిపార్ట్మెంట్. ఈ కార్యక్రమంలో దన్నపునేని అశోక్ కుమార్, డా.స్రవంతి, జయరాం, రాయలసీమ సలహాదారులు వేణు గోపాల్, రాయలసీమ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి విక్రమ్, నాగేంద్ర, నాగరాజు, సుంకన్న, నియామత్ భాషా, ఇలియాస్ భాషా, రంగనాయకులు, హైదరాబాద్ బృందం కొమటి రమేష్ బాబు, వరికుప్పల గంగాధర్, జి. హరిప్రకాశ్, ప్రదీప్ రెడ్డి, బత్తిని రాజేశ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com